# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine
from The Telugu Fine Arts Society, Inc.


పాఠకులకు ధాత యుగాది శుభాకాంక్షలు



BEST WISHES FOR DHATA NEW YEAR TO OUR READERS


Bulk Rate
US Postage

Address Correction Requested



MARCH 1996

# తెలుగు జ్యోతి

*********************************
సంపుటి:13 మార్చి 1996 సంచిక:3
*********************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
emai: jonnada1 @ chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 Westend Ave., #60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P: (908) 238-1681
F: (908) 238-1681

**Committees**

*Annual Cultural Events*
Mr. C. Siva Kumar
(908) 417-5921

*Membership Services & Community Affairss*
Mr. Satyanarayana Jasti
(516) 294-8424

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: (914) 838-0840
email: dsr@vnet.ibm.com

*Editor, Telugu Jyothi*
*Dr. Kidambi Raghunath*
*1 Woodlake Drive*
*Piscataway, NJ 08854*
*P: (908) 463-0876*
*F: (908) 463-1221*


ముఖచిత్రం:
వసంతాగమనం
చిత్రకారిణి-
జెట్టి నిర్మల
Machilipatnam, AP

## మామాట

పాఠకులకు ధాత క్రొత్త సంవత్సరములో మీకందరకూ శుభం కలగాలని కోరుతున్నాము. క్రొత్తసంవత్సరం క్రొత్తకోరికలకు ప్రారంభం. ఈ సంవత్సరం అమెరికాలోనూ, ఇండియాలో లోనూ ఎన్నికలు జరిగి క్రొత్త ప్రభుత్వాలు ఏర్పడే సూచనలు కనబడుతున్నాయి. అమెరికాలో వలసదారులకు కొన్ని క్రొత్త క్రొత్త నిబంధనలు రావచ్చు. ఇండియాలో కూడా విదేశ పెట్టుబడులకు కొంత మార్పులు రావచ్చు. ఈ పరిస్థితులలో మనం మన విధానాలను, పద్ధతులను పటిష్టం చేసుకోడానికి ప్రయత్నాలు చేయాలి. ముఖ్యంగా మన యువత ముందుకు రావాలి. అందుకు మన తె.క.స. యువతకు ప్రాధాన్యం కలిపిస్తోంది. మీరందరూ కూడా వారిని ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు తగిన ప్రణాళికల రూపకల్పనకు మన సమితి మద్ధతు సమృద్ధిగా ఉంటుందని తెలియజేయండి.

ఈ మధ్య ఒక విపరీతమైన వార్తవిన్నాను. జాతీయంగా తెలుగు సంఘంలో పెద్దపదవిలో వున్న ఒకరు కర్ణాటక సంగీతం కేవలం తమిళులదికదా దానిని మన తెలుగు సంఘాలు ఎందుకు ప్రోత్సహించాలి అని అన్నారుట. దీన్ని బట్టి మన తెలుగువారు మన సంస్కృతిని గూర్చి ఎంతవరకు తెలుసో తెలుస్తున్నది. ఈ సంచికలో శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి గారి సంగీత శ్రీనివాసంలో గత 800 సంవత్సరాలుగా వివిధ భాషల వాగ్గేయకారులందరూ ముఖ్యంగా తెలుగులోనే కీర్తనలను రచించి తెలుగుభాషకు ఎంత సేవచేసారో తెలుస్తుంది. భరతనాట్యంలోని జావళీలు, పదాలు ఎక్కువశాతం తెలుగులోనే రచింపబడ్డవి. అసలు తంజావూరు సంస్థానంలో కర్ణాటక సంగీత ప్రాబల్యం తెలుగు రాజైన రఘునాథరాయల పాలనలో ఎక్కువయింది. క్రొత్త సంవత్సరంలో నా కోరిక ఏమిటంటే మన తెలుగు సంస్కృతి మనతోనే సమసిపోకుండా అందరూ ప్రయత్నించగలరని.. మరి మీ అభిప్రాయాలు కోరికలు తెలుపుతారుగా.

ఇట్లు, తమనేస్తం.... కి.ర.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. మామాట.................. | 2 |
| 2. From the President......... | 3 |
| 3. ధాత.... పద్యకవిత.....వేమూరి వేంకట రామనాధము... | 3 |
| 4. కల్గునా ఉగాది..కవిత....గోపాలకృష్ణమూర్తి...................... | 3 |
| 5. తె.క.స ఉగాది కార్యక్రమము...... | 5 |
| 6. 20 Questions....Bharati Kalasapudi..... | 9 |
| 7. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 11 |
| 8. అడవిలో వెన్నెల..బహుమతికథ..సత్యప్రకాశరావు | 12,13 |
| 9. చంద్రకాంతలు..వంటా వార్పూ...పి.కృష్ణవేణి.......... | 13 |
| 10. తట్టుబ్రతుకులు..బహుమతికథ.... శివాని..... | 14,15 |
| 11. ఏలాపాడనురా..పాట...మంత్రవాది శ్రీరామమూర్తి..... | 15 |
| 12. సఖి....గేయం...ఆచార్య తిరుమల | 15 |
| 13. సంగీతశ్రీనివాసం...వ్యాసం...ద్వారం వి.జె.లక్ష్మి..... | 17-22 |
| 14. వైశ్వానరుడు...గేయం...రాజ్యలక్ష్మి రంగారావు..... | 22 |
| 15. మెఱపులు....వేమూరి వేంకటరామనాధము.... | 23 |
| 16. Response to youth conerns..S.N. Maruvada | 24-27 |
| 17. మిత్ర్ కో పత్ర్....గేయం...కనకప్రసాద్....... | 27 |
| 18. అక్షరము...వ్యాసం....విశ్వనాథ అచ్యుతరాయలు | 29 |
| 19. ఆవాహన...సీరియల్..ముదిగొండ శివప్రసాద్..... | 30-35 |
| 20. దేశభక్తిగీతం..శేషం సుప్రసన్నాచార్యులు..... | 35 |
| 21. Application Form............ | 36 |
| 22. Matrimonials....... | 37 |
| 23. Answers to 20 questions. | 38 |


**ధాత ఉగాది కార్యక్రమం...ఏప్రెల్ 20, 1996**

వివరాలకు ... వ పేజీ చూడండి.


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.



ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

**FROM THE PRESIDENT....** **March 1996**

**Dear Members/Guests:**

During the past month, the Board of Trustees are busy putting together an agenda for the Ugadi program to be held on April 20, 1996 at New Brunswick High School. It is amazing to see how many very talented youngsters we have in our midst, that we were able to put together the enclosed agenda for this program in a very short period. I request you to come in large numbers to this Ugadi program and encourage our young artists.

As I mentioned last month, I am seeking young adults interested in setting future directions for TFAS. These are changing times and we neednew ideas to adpat to new realities and make TFAS relevant in the 21st century. Please contact me with your vision of the future and suggestions for possible plans of action.

**Rama K. Jonnada**
President, TFAS



## కల్గినా- అట్టి పైడి ఉగాది మనకు!

సీమ లేనట్టి రసమూర్తి సింధురాజు
గట్టులేనట్టి శూన్యమాకాశరాజు
దృక్కుకందని మొనగాడు దిక్కురాజు
కడగి ముగ్గుర నడపును కాలరాజు

నీటి తావుల దిబ్బల నిలుపగలడు
దిబ్బలందున చెఱువుల తీర్చగలడు
కాలమహిమకు మూడు లోకాల నెదురు
ఎచ్చటను లేదటన్నది పచ్చినిజము

కాల భూపతి సర్వలోకాల నేల
నేలయంతయు తిరిగెడు వేళన తన
సైనము జలీలె ప్రభవాది యర్వదేండ్లు
వాని యాదులు గాదులై వరలు చుండు

ఏ యుగాదిన బుట్టెనో ఈ యుగాది
ఎవరి తరమౌను చెప్పగా ఈ జగాన
అంకెలందున కొలువున్న ఆ యుగాది
వయసు పెద్దది పెద్దదే వైభవమ్ము

యువ దాటి ధాత నడుగు పెట్టె
కాలరాజీ దినంబున హేల విరియ
ఒక్క వత్సర మీయింట నుండునతడు
సిరియు సంపద వర్ధిల్లు ధాతృముఖమున

రాజు రాకను గమనించి రంగు లద్దు
చీర ధరియించె ప్రకృతి రాజీవనేత్ర
ముంచుకొనివచ్చు సిగ్గునమోము దాచె
మంచు మేలి ముసుగులో మమత పెంచి

ఒడలు బంగారు ముద్దగా నొప్పమీఱ
కలిమి కత్తియమేడలో కులుకుచుండె
అతుకులద్దిన చీరతో ఆకుటింట
పస్తులనె ప్రొద్దుపుచ్చు నిర్భాగ్యురాలు

పండుగన్నది యెవరికి? పసిడిడోల
నూగువారికె-మట్టిలో మాగువారి
కుండునా పండుగన్నది-ఉప్పుగంజె
పాయసమ్ముగువారికి పండుగదియె

పేద గుండెల సంతృప్తి పెరుగునపుడు
బీదకన్నుల చిఱుకాంతి వెలుగునపుడు
వచ్చునట్టి యుగాదియే -పండుగగును
కల్గునా? అట్టి పైడి ఉగాది మనకు

-బూరుగల గోపాలకృష్ణమూర్తి




# ధాత

క॥ యువ భావస్ఫోరకమై
భువి వదలిన యక్క చరణ భూషణ నివహా
చ్ఛవి గుఱుతుల పుల్కలతో
నవ చైత్రము నీ కొసంగినది హారతులన్.

క॥ తన పేరు ముద్దుగానీ
కొనగూర్చెను ధాత, మిగత కూతుళ్ళకు ద
క్కని భాగ్యము, భారతి నొస
టను గల విధివ్రాత తెల్పుటలవియె నీకున్ ?

క॥ ధరియించుట, పోషించుట,
అరుదౌ నీ నామమూల మగుటను, ప్రజలో
మురిపము పోషించితివను
బిరుదందుము శాశ్వతముగ పృథ్వీస్థలిపై.

క॥ ధాతువు లేడింటను ప్ర
ఖ్యాత పటిష్ఠత్వ దాయకాత్మవు, దశద
ర్శాతత సంబంధము పరి
పూత మహేశ్వరి నీకు, పుణ్యవిహారిణీ.

క॥ ఈ కోయిల లెప్పటివే,
ఆ కూతల మాత్ర గద్గదాశ్రుస్రావ
వ్యాకుల వీణాతంత్రుల
శోకాప్లుతులు పల్కు చుండుట కనవా ?

క॥ ఈ సంజలు వెనుకటివే,
ఆ సన్నని వెల్గు సందులందజ్ఞాతా
వేశములో జీర్ణించిన
ఆశాభావంపు తుంపుటంచులు కనుమా.

క॥ అవనికి సాంస్కృతికముగా
ధ్రువతారగ భరతమాత తొలి పేరొందెన్;
అవినీతి బొమ్మరిల్లుగ
చివురించును నేడు, మార్పు చేయంగలవా ?

క॥ ధాతా, వెనుకటి ఋజుతలు
చాతుర్య వ్యూహమందు సడలినవమ్మా;
నీతికి పునరాసనసం
ధాతవు కావలెను నీవదాన్యత కలనన్.

క॥ ధాతవగుట మా నొసలున
వ్రాత నొకింతైన మేలు పఱచంగలవా,
'తాత గిలుకు మీ కర్మము
నా తరమా మార్పుచేయ' నందువొ యేమో.

వేమూరి వేంకటరామనాథం
Piscataway, NJ

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా, మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200
908-405-8863
908-821-7309
(PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200
908-405-8863
908-821-7309
(PAGE 24 HOURS)

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పిస్తున్న

## ధాత యుగాది వేడుకలు

శనివారం, ఏప్రిల్ 20, 1996
సా. 5:00 గంటలకు

న్యూ బ్రన్స్విక్ ఉన్నత పాఠశాల, న్యూ బ్రన్స్విక్, న్యూజెర్సీ
ప్రవేశం: పెద్దలు $ 10; పిల్లలు, సీనియర్స్: $ 5

5:30 - 6:30 గం. : యుగాది విందు
6:30 - 10:30 గం. : సాంస్కృతిక కార్యక్రమాలు

# Telugu Fine Arts Society

*proudly presents*

## dhAta Ugadi Celebrations

on Saturday, the 20th April, 1996 at 5:00 PM

New Brunswick High School, New Brunswick, NJ

Registration: Regular - $10;
Children (under 12) and Senior Citizens - $5.

5:30 - 6:30 PM : Ugadi Feast
6:30 - 10:30 PM : Cultural Programs

---

సంధాత: మహేష్ సలాది

- ప్రార్థన: శ్రీమతి రమ గండికోట
- పంచాంగశ్రవణం: శ్రీ మురళీకృష్ణ
- నృత్యం: కు. శ్యామల చెరువు
- వాయిద్య సంగీతం: విజయ్ పండిట్,శ్రీనివాస్ గొల్లపూడి
- నాటిక: "భద్రాచల రామదాసు": దర్శకత్వం శ్రీ టి.వి.కృష్ణ
- నృత్యం: శ్రీవల్లి చివుకుల
- పౌరాణిక పద్యాలు: శ్రీ దామా వెంకయ్య
- పద్య రూపకం: "భామాకలాపం, శ్రీకృష్ణ తులాభారం": శ్రీలేఖ, "కళాప్రపూర్ణ" ప్రశాంత్ కొచ్చెర్లకోట
- తె.క.స. చే పిల్లలకు బహుమతి ప్రదానం
- కీ.శే. డా. రాంరెడ్డి గారికి కె.వి.రావు-జ్యోతి రావు బహుమతి ప్రదా-నం
- కూచిపూడి నృత్యం: శ్రీమతి వనజ ఉదయ్
- నాటిక: "కళ్ళు": దర్శకత్వం శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ

MC: Sri Mahesh Saladi

- Prayer : Smt. Rama Gandikota
- Panchanga Sravanam : Sri Muralikrishna
- Bharatanatyam recital: Ku. Syamala Cheruvu
- Instrumental Music: Vijay Pandit, Srinivas Gollapudi
- Drama: "Bhadrachala Ramadasu" Dir. by T.V.Krishna
- Telugu Poetry recital: Sri Dama Venkaiah
- Bharatanatyam recital: Smt. Srivalli Chivukula
- Dance Drama "Bhamakalapam, Srikrishna Tulab-haram" : Srilekha and "Kalaprapoorna" Prashant Kocherlakota
- Talent Recognition Awards to children by T.F.A.S.
- Drs. K.V.Rao-Jyoti Rao award presentation to (Late) Dr. Ram Reddy
- Kuchipudi Dance Recital: Smt. Vanaja Uday
- Telugu Drama "kallu": Dir. by Dr. Appajosyula Satya-narayana

---

**Directions to New Brunswick High School:** (1125 Livingston Ave, New Brunswick)

1. *NJ Tpk. Exit 9 to Rt. 18 N to Rt. 1 S.:* See 6.
2. *GSP S. Exit 130 to Rt. 1 S.:* See 6.
3. On Rt. 1 S, after the light at Rt. 130, take exit for Rt. 26 N. (Livingston Ave); after three more traffic lights, the school is on the left. Parking is behind the school.
4. From Rt. 1 N, after Cozzens Ln. light in No. Brunswick, take exit for Rt. 26 N. After three more traffic lights, the school is on the left. Parking is behind the school.
5. Rt. 27 N. or S.: turn into Franklin Blvd. in Somerset towards business dt. 1st light left into Hamilton St. 2nd st. on right.

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- Business - Executive
- Professional - Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

**Hindu Temple And Cultural Society Of USA, Inc.**
**Sri Venkateswara Temple (Balaji Mandir) & Community Center**
(Non-profit tax exempt organization, ID# 22-3003436)
**780 Old Farm Road, Bridgewater, NJ 08807;**
**Telephone: (908) 725-4477**

---

***presents a scintillating***

# Carnatic Vocal Music Concert

*(to raise funds for the construction of*
*Sri Venkateswara Temple*

**By**

# Padmashree Dr. K. J. Yesudas

*accompanied by*

**Bangalore Thyagarajan - Violin**
**Thiruvarur Bhaktavatsalam - Mridangam**
**Thirupanithura Radhakrishnan - Ghatam**
**Sritharan - Thambura**

## Saturday, May 4, 1996, 6:00 pm
## at New Providence High School, New Providence, NJ

**Admission:**
**Sponsors $50/person,**
**General Admission: $20/person; $50/three persons**
**Students: $15/person (with student ID)**

---

**For tickets, please contact:**

| | | | |
|---|---|---|---|
| Temple: | (908) 725-4477 | Uma Vallabhaneni: | (201) 337-6283 |
| Geetha Prasad: | (201) 762-3720 | Sankara Rao Polepalle | (908) 264-7422 |
| S.S. Iyer: | (908)238-1119 | Ramakrishna Chalikonda: | (908) 873-3773 |

---

**Directions**: (1) Traveling on Rte.78 West(from Parkway, Turnpike, New York, etc.)
Take 78 West to Exit 43 (New Providence and Berkeley Hts). Turn right at the end of exit ramp. Turn right at 2nd light into Mountain Ave. At 3rd light turn left into South St. Then follow (3) below.
(2) Traveling Rte. 78 East (from 287, Western NJ, PA, etc.)
Take Rte. 78 East to exit 44 (New Providence & Berkeley Hts). Turn left at traffic light at the end of exit ramp into Glenside Ave. Go a short distance, and turn left into Glenside Rd and under Rte. 78. Cross Mountain Ave intersection (AT&T building is on your left). Then the road becomes South St. Then follow (3) below.
(3) At 1st light turn left into Central Ave. After A&P, look for Summit Speech School on right side. After the Speech School, turn right into Balcon Drive. Then turn right into Pioneer Drive and enter into the School parking lot.

# Investment Management & Estate Planning
# On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**


**Ram Kolluri CFP**

**Principal, Individual Asset Planning Corporation**

**Registered Investment Advisors**

**103 Carnegie Center, Ste. 100**

**Princeton, NJ 08540**

**800-637-9955 / 609-452-2929**

YOUTH FORUM

Bharati Kalasapudi, New Hyde Park

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions and provides answers else where in this issue. The topic of this month, is "Earthquakes".

1. What did the early Greeks think caused an earthquake?
2. What is a standard measure for measuring an earthquake's magnitude?
3. Who invented the Richter scale?
4. What is the theory of plate tectonics?
5. What is the Elastic Rebound Theory?
6. What is an epicenter?
7. What are three kinds of waves an earthquake produces?
8. What is the importance of the Pacific Ring of Fire?
9. What is a fault?
10. What is a well known fault in the United States, where is it located and how long is it ?
11. When did the famous earthquake in Tangshan, China occur and what was the measure on the Richter scale?
12. What number and above on the Richter scale can a lot of damage occur?
13. What is the intensity of an earthquake measured by?
14. Who invented it?
15. What is a tsunami?
16. Where did the word tsunami originate from and what does it mean?
17. Where did an earthquake wipe an entire city from the face of the earth, what city was it and when did it happen?
18. Which one usually caused more damage, a tsunami or an earthquake?
19. What building in California is quakeproof?
20. How long does an earthquake usually last?

(ANSWERS ON P 38)




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# హైదరాబాదు లేఖ – మార్చి 1996

ధాతనామ సంవత్సర నూతన ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు!!

దేశరాజకీయాలు రకరకాల మలుపులు తిరుగుతున్నాయి. ప్రతిపార్టీలోనూ ముసలాలు పుట్టాయి. శ్రీమతి లక్ష్మీపార్వతి సింహగర్జన పేరుతో సుమారు 20 లక్షలమందితో విజయవాడలో చరిత్రాత్మకమైన సమావేశం జరిపారు. హవాలా కుంభకోణం తరువాత హౌసింగ్ కుంభకోణం ఢిల్లీలో వెలుగులోకి వచ్చింది. రాజ్యసభ ఎన్నికలలో సినీనటి జయప్రద, దగ్గుపాటి ప్రభృతులు ఎన్నికైనారు. హైదరాబాదుకు చెందిన బి.జె.పి. దళనాయకుడు బంగారు లక్ష్మణ్ గుజరాత్‌నుండి రాజ్యసభకు ఎన్నికైనారు. రాష్ట్రమంత్రివర్గంనుండి ఎన్.టి.ఆర్ కుమారుడు హరికృష్ణ రాజీనామాచేశారు. తెలుగుదేశం పార్టీ, హరికృష్ణ వర్గం, బాబువర్గం, లక్ష్మీపార్వతి వర్గంగా చీలిపోయింది.

మహాశివరాత్రి వైభవోపేతంగా జరిగింది. శ్రీశైలం, కీసరగుట్టవంటిచోట్ల లక్షలాది భక్తులు దర్శనాలు చేసుకున్నారు. "తపోవన్" వార్షికోత్సవం వైభవోపేతంగా జరిగింది. నర్తకి లక్ష్మీమోహన్, సాహితీవేత్త పోతుకూచి సాంబశివరావు, విద్వాంసులు ఎం.ఎల్.నరసింహారావు ప్రభృతులు పాల్గొన్నారు. చాగంటి కపాలేశ్వరరావుగారు 'త్యాగరాజస్వామి' పై సోదాహరణ సంగీత ప్రసంగంచేసి ఆనందింపజేశారు. ఎన్.టి.ఆర్ అస్తమయంవల్ల చాలా ఉత్సవాలు రద్దుకావడమో, వాయిదాపడడమో జరిగాయి. రవికోటిమఠం వీరభద్రయ్యగారు రచించిన 'రేవణసిద్ధచరిత్ర' అనే ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరింపబడింది. శివానుభవసమితి హైదరాబాదు, నందీశ్వర లిటరరీఫోరం, మహబూబ్‌నగర్ వారిసంయుక్త ఆధ్వర్యంలో ఈ సాహితీసదస్సు హైదరాబాదులో జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ప్రొఫెసర్ రామకృష్ణయ్యగారు నియమింపబడ్డారు. త్రిపురనేని రామస్వామిచౌదరిగారి పైరుమీద శ్రీరావిపూడి వెంకటాద్రికి అవార్డు ప్రదానం చేశారు. నీతా జంగయ్య స్మారక అవార్డు సినారె గ్రహించారు.
కాంగ్రెసు మాజీ అధ్యక్షులు దేవకాంత్ బారువా, సుప్రసిద్ధ గాంధేయవాది శీల భద్రయాజీ, ప్రముఖ పారిశ్రామికవేత్త బి.వి.రావు, పత్రికాసంపాదకుడు ఆలపాటి రవీంద్రనాథ్, మాజీ కేంద్రమంత్రి పి.సి. సేథీ అస్తమించారు.
మాడుగుల నాగఫణిశర్మ మహా సహస్రావధాన్ని చక్కగా చేశారు. 'ప్రతివారం' అనే క్రొత్త రాజకీయవారపత్రిక హైదరాబాదునుండి ప్రారంభమైంది. విశ్వసాహితి, దామోదరం సంజీవయ్య ట్రస్టువారి సంయుక్తాధ్వర్యంలో దామోదరం సంజీవయ్యగారి 75వ జయంతి హైదరాబాదులో వైభవంగా జరిగింది. వేమూరి వేంకటరామనాధంగారు అమెరికానుండి వచ్చి తెలుగు విశ్వవిద్యాలయంలో 'అందాల కందాలు' వినిపించి రసజ్ఞులను అలరించారు. అమెరికాలో భారతరాయబారిగా శ్రీ నరేశ్‌చంద్రని నియుక్తులైనారు.
ఇప్పటికి ఇక సెలవు. మళ్ళీ వచ్చేనెలలో కలుద్దాం...–

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132B, Central Excise Colony, Hyderabad 500 013. P: 761 4668.

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**CALL INDIA FOR 59¢ / MIN**

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE

న్యూజెర్సీ కథల పోటీలో రూ. 1000/-ల
బహుమతి పొందిన కథ

# అడవిలో వెన్నెల

– పొన్నాడ
సత్యప్రకాశరావు



"ఆ! నా కెందుకులే అంత మంచి చీర... నేనేమైనా ఉద్యోగాలు చెయ్యాలా? ఊళ్ళేలాలా?"

వరండాలో నుంచి మరదలు దుర్గ గొంతు వినబడటంతో చదువుతున్న పుస్తకంలోంచి క్రీగంటితో చూసింది మమత. ఇరుగు పొరుగుతో కలసి ఇన్‌స్టాల్‌మెంట్‌లో చీరలు అమ్మే సుబ్బలక్ష్మి దగ్గర చీరలు సెలెక్ట్ చేసుకొంటోంది దుర్గ.

"పైగా నే నే చీర కట్టుకొన్నా ఆయన పట్టించుకోరు. పట్టించుకోడానికి పొగడడానికి నా కెవరూ మగస్నేహితులు లేరు" దుర్గ గొంతుకి ఈసారి ముసిముసి నవ్వులు తోడయ్యాయి.

వాళ్ళందరి టార్గెటూ తనేనని తెలుసు మమతకి.

"ఈ మధ్య ఇలాంటి మాటలు ఎక్కువగా వినిపిస్తున్నాయి... తన పట్ల, తన తల్లి పట్ల చాలా అనుచితంగా ప్రవర్తిస్తోంది దుర్గ. తమ్ముడితో చెప్పినా లాభం లేదు. వాడో గంగిరెద్దు... ఎవరో ఒకళ్ళు సర్దుకుపోవాలంటాడు... ఆవిడ ఎప్పుడూ సర్దుకుపోదు. తమ పొడ అసలు గిట్టడం లేదు. ఏం చెయ్యాలి? పోనీ తననీ, తల్లినీ పోషిస్తున్నారా? అంటే అదీ లేదు. తను ఉద్యోగం చేసుకుంటూ నెలకు నాలుగు వేలు తెచ్చుకొంటోంది. అమ్మకు పెన్షన్ వస్తోంది. నిజానికి తమ్ముడి జీతం వారిద్దరికీ, పిల్లలకీ చాలదు. తనకి మాత్రం ఎవరున్నారనుకుని తన సంపాదనంతా వాళ్ళకే ఖర్చు పెడుతోంది. పిల్లలని తన పిల్లలలాగే పెంచుతోంది. అయినా తమ ఉనికిని భరించలేకపోతోంది. ఎందుకో!?" మమత ఆలోచనలు గతంలోకి పరిగెట్టాయి.

––– ––– –––

తండ్రి యాక్సిడెంట్‌లో చనిపోయినప్పటికి మమత ఇంటర్ ఫస్ట్ ఇయర్, ఆమె తమ్ముడు ఫోర్తు క్లాసులోను వున్నారు. మమత తల్లికి చదువు రాదు. వంట మనిషిగా పనిచేసి, బట్టలు కుట్టి పిల్లలను చదివించింది కాంతమ్మ... మమత మేనమామలు కొంత సాయం చేశారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం సంపాదించేసరికి మమతకి పాతికేళ్ళు నిండిపోయాయి. పెళ్ళి చేసుకొని తను వెళ్ళి పోవచ్చు. కాని తమ్ముడి చదువు పూర్తికాలేదు... అందుకోసం మొదటిసారిగా పెళ్ళిని వాయిదా వేసింది మమత. అయితే ఆమె తమ్ముడు డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగంలో అడుగుపెట్టగానే ప్రేమలో పడ్డాడు... తల్లి చివాట్లు పెట్టింది అక్కకి పెళ్ళికాకుండా చేసుకుంటావా అంటూ...

తమ్ముడి బాధ చూడలేక తనే దగ్గరుండి అతని పెళ్ళి చేయించింది మమత... అప్పటికి ఆమెకి ముప్పై నిండిపోయాయి.

అంతకు ముందే పరిచయమయ్యాడు వసంత్. తన మనసులోని మాటను చాలా సూటిగా అడిగాడు. మమతే కాదంది.

"ఇది సినిమా కాదండీ అభినవ సంధ్యగారూ! జీవితం... మీ త్యాగం అర్థంలేనిది... పనికిరానిది... 'నేను త్యాగం చేసాను' అని చెప్పకోవాలన్న తపనే నాకు ఎక్కువగా కనిపిస్తోంది... మీరు చేస్తున్న దానికన్నా. తల్లి, తమ్ముళ్ళ బాధ్యతలు వదిలెయ్యమని నేను చెప్పను. మీ జీవితాన్ని చక్కపెట్టుకోవాల్సిన బాధ్యత కూడా మీ మీదే వుందని మర్చిపోవద్దు. రెంటినీ నిర్వహించండి... మీకు అభ్యంతరం లేకపోతే... నేను... మిమ్మల్ని... పెళ్లి చేసుకుందామనుకొంటున్నాను" నిజంగా చాలా సూటిగా అడిగాడు వసంత్. అతను ప్రాక్టికల్ మనిషి... అతని మాటలు మమత అహాన్ని తృప్తిపరచలేకపోయాయి.

"తన త్యాగాన్ని అతను గుర్తించటం లేదు... అతనికి పెళ్ళి చెయ్యాల్సిన చెల్లెళ్ళు, చదువుకొంటున్న తమ్ముడు వున్నారు. తనూ సంపాదిస్తోంది. తనని పెళ్ళి చేసుకుంటే తన సాయంతో అతని బాధ్యతలు సులువుగా తీర్చుకోవచ్చుననుకుంటున్నాడా?" ఇలా ఆలోచించిన మమత "పెళ్ళికి నాకు అభ్యంతరం లేదు... ఒక్క షరతు. నా తల్లి, తమ్ముళ్ళ బాధ్యతను మీరు కూడా వహించాలి" అని అడిగేసింది.

"డెఫినిట్లీ! మీ తమ్ముడికి ఉద్యోగం వచ్చేదాకా మన దగ్గరే వుండొచ్చు."

"ఉహు! అలా కాదు... మా అమ్మ నన్ను ఎంతో కష్టపడి చదివించింది. ఆమె నా దగ్గరే వుండాలి"

"మీ తమ్ముడిని కూడా పెంచిందిగా. అతనికి బాధ్యత లేదా... పైగా తల్లి బాధ్యత తనయుడిదే. అయినా మనం వీలయినంత సహాయం చేస్తూనే వుందాం."

"అలా కాదు... రేపొద్దున్న వాడి పెళ్ళాం అమ్మను సరిగ్గా చూడకపోతే... అందుకని అమ్మ నా దగ్గరే వుండాలి..." మమత మంకుపట్టు అంతగా నచ్చలేదు వసంత్‌కి. వసంత్ మమతని మనస్ఫూర్తిగా ప్రేమించిన మాట నిజమే. అతను అంతగా స్థితిమంతుడు కాకపోవటంతో అందరిలాగే ఎంప్లాయిస్ గర్ల్‌నే చేసుకోవాలనే ఉద్దేశంతో వున్నాడు... తన ఒక్క జీతంతో అతని బాధ్యతలు నెరవేర్చలేడని అతనికి తెలుసు... అయితే భార్య సంపాదన మీద పూర్తి హక్కులు కావాలని ఆమె వాళ్ళకి ఎటువంటి సహాయం చెయ్యకూడదని ఆంక్షలు పెట్టేటంత సంకుచిత మనస్కుడు కాదు. అతని తల్లిదండ్రులు కట్నం ఆశిస్తున్నా కట్నం తీసుకోకుండా మమతని పెళ్ళి చేసుకోడానికి ఇంట్లో వాళ్ళని ఒప్పించాడు... కానీ మమత తల్లి పెర్మనెంట్‌గా వాళ్ళ దగ్గర వుండటానికి అతని తల్లి ఒప్పుకోలేదు... ఆవిడ ఓ యావరేజ్ అత్తగారిలాగే మాట్లాడింది. పరోక్షంగా సహాయం చెయ్యడానికి వసంత్ సిద్ధపడినా మమత సుముఖంగా లేదు... అతను ఎంతో నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు... కానీ మమత చాలా మూర్ఖంగా ప్రవర్తించి అతని మనసుని గాయపరచింది... అతని పెళ్ళి వేరెవరితోనో... ఆఫ్‌కోర్స్, ఎంప్లాయిస్ గర్ల్‌తోనే జరిగిపోయింది.

త్యాగ గుణం మంచిదే కానీ "త్యాగం చేస్తున్నాను" అనే భావం ఓ పెద్ద మేనియా. వాళ్ళు నార్మల్‌గా ప్రవర్తిస్తే బాగానే వుంటారు కానీ... దానికి 'గుర్తింపు' కోసం 'తగిన ప్రతిఫలం కోసం ఎక్కువగా ఆశించి అసంతృప్తికి గురి అవుతారు... మొండిగా తయారవుతారు...మోడుగా మిగిలిపోతారు.

మమత విషయంలో జరిగింది అదే. ఆమె ఉద్దేశం మంచిదే అయినా ప్రాక్టికల్‌గా ఆలోచించి వుంటే ఆమె జీవితం హాయిగానే వుండేది. ఒక్కోసారి 'యాక్సెప్టెన్స్" అవసరం అవుతుంది. పరిస్థితులని 'అంగీకరించాలి'. దానిని 'ఓటమి'గా తీసుకోకూడదు...

మమతకి నలభై వసంతాలు గడచిపోయాయి... తమ్ముడికి ఇద్దరు పిల్లలు... బాబు... పాప... ఇద్దరూ ఆమె దగ్గర బాగా చేరికయ్యారు. ఆమె సంపాదనంతా వాళ్ళకే ఖర్చుపెడుతుంది. అయినా మరదలు దుర్గకి అత్తగారన్నా, ఆడపడచన్నా అస్సలు పడదు... పెళ్ళిచేసుకున్న తమ్ముడు ఆమె సంగతీ ఆమె పెళ్ళి సంగతీ ఎప్పుడో మర్చిపోయాడు... తల్లే అప్పుడప్పుడు పోరుతూ వుంటుంది. ఇరుగు పొరుగుకి సంబంధాలేమైనా వుంటే చెప్పమని అడుగుతూ వుంటుంది. రాను రానూ ఆ విషయం పట్ల ఉదాసీనత, నిర్లిప్తత ఏర్పడ్డాయి. "ముట్లుడిగే వయసులో పెళ్ళేమిటి" అని ఎంతో దారుణంగా దుర్గ ప్రక్కవాళ్ళతో అనడం మమత వినకపోలేదు... వసంత్‌లా మరి ఎవరూ ఆమెకి చేరువ కాలేదు. వసంత్ ఎంతో మంచివాడు. తను మూర్ఖంగా ఆలోచించి పోగొట్టుకొన్నదేమిటో ఆమెకి అర్థమయ్యేసరికి అన్నీ చేజారిపోయాయి. ఆలోచిస్తే వసంత్ చెప్పినదే నిజమనిపిస్తోంది. తన సంపాదన తిని తనని అసహ్యించుకొంటున్నారు... బాధ్యతగల కొడుకే తల్లిని తోబుట్టువుని చీదరించుకొంటూ వుంటే వసంత్ తల్లి తమని ఎలా చూస్తుంది? ఎలా చూసినా కనీసం వసంత్ ప్రేమ అయినా దక్కేది... ఇప్పుడు 'రెంటికి చెడిన రేవడు'లా అయింది తన పరిస్థితి. పైగా ఒంటరి ఆడదంటె అందరికీ చులకన. ఆఫీసులో బాస్ దగ్గరనుంచి ప్యూన్ వరకు "అడవి కాచిన వెన్నెల" అనుకొంటూ తెగ బాధ పడిపోతూ వుంటారు, రాస్కెల్స్. ఒకరిద్దరు మంచివాళ్ళు లేకపోలేదు. నిస్వార్థంగా సాయపడేవాళ్ళు తక్కువే.. ఉన్న ఆ ఒకరిద్దరు "మంచివాళ్ళు" ఎప్పుడైనా ఏదైనా సాయం చేస్తే "మగ స్నేహితులు" అంటూ దుర్గ దెప్పుతూనే వుంటుంది."

"ఆంటీ" అంటూ స్కూలు నించి వచ్చిన పిల్లలు మీదపడటంతో ఆలోచనల్లోంచి తేరుకుంది మమత.. . ఆ పిల్లలతో ఆడుకొని అన్నీ మర్చిపోతున్న సమయంలో ఆమెకి వచ్చింది ఓ ఆలోచన.

***

వారం తిరక్కుండా వేరే అద్దె ఇల్లు చూసుకొని తల్లితో కలసి వెళ్ళిపోయింది మమత. అంత ధైర్యం చేస్తుందని అనుకోని దుర్గకు మింగుడు పడలేదు. వంట పని అత్తగారు, పిల్లల ఆలనా పాలనా ఆడపడుచు చూస్తూ వుండడంతో కొవ్వెక్కిన దుర్గకు ఇల్లు, పనులు నడపడం కష్టమయింది. మమత ఎవర్నైనా 'దత్తత' తీసుకుందామనే ఆలోచనలో వుంది అని వినేసరికి తన పిల్లలలో నెవర్నైనా తీసుకొంటే బాగుంటుంది... ఆమె ఆస్తి కలిసొస్తుందని ఆశ

వంటా-వార్పూ

## చంద్రకాంతలు

పి.కృష్ణవేణి, **Mahwah, NJ**

మన హిందూదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు ఆంధ్రులు చేసుకునే అతి మృదుమధురమైనటువంటి తియ్యని శ్రేష్ఠమైన పిండివంటలలో ఒకటిగా పేరెన్నికగాంచినది. ఇది ముఖ్యంగా హిందూ పండుగలయందు ఇతర వేడుక సమయములందు తఱచుగా చేసుకునే పిండివంట.

**కావలసిన దినుసులు** -- 1. ఒకకప్పు పొట్టు పెసరపప్పు 2. ఒక టేబిల్‌స్పూన్ బియ్యం 3. ఒక కప్పు పంచదార 4. అర టీస్పూను ఏలకులపొడి 5. పావు టీస్పూను ఉప్పు 6. రెండు కప్పుల నీరు.

**తయారుచేయు విధానము**- పెద్దసైజు నీరు బాగా పీల్చుకునే కాటన్ గుడ్డను బాగాతడిపి, నీరు బాగాపిండి శుభ్రమైన స్థలములో పరచవలెను. పొట్టు పెసరపప్పును, బియ్యంను కలిపి 4 లేక 5 గంటలు నానబెట్టి పెసరపొట్టు పూర్తిగా పోయేలాగున కడిగి నీరు వంచివేయవలెను. ఆమిశ్రమాన్ని బ్లెండరులో వేసి మెత్తగా రుబ్బుకోవలెను. పంచదార, ఉప్పు, నీరు ఒక దళసరి పాత్రలోపోసి మరిగించవలెను. తరువాత బ్లెండ్‌చేసిన పిండిని అందులో వేసి కలుపుతూండవలెను. కలిపేటప్పుడు సన్నని సెగ ఉంచవలెను. మొత్తం మిశ్రమము బాగుగా ఉడికి ముద్దగా అయినట్లు తెలుస్తుంది సెమి లిక్విడ్ స్టేట్ .ఈ మిశ్రమము సరిగా ఉడికినట్లు టెస్టు- తడిపి బాగా పిండి పరచిఉన్న కాటన్ గుడ్డపై కొంచెము మచ్చుకువేసి చేతికి నూనె రాచుకుని పట్టిచూస్తే చేతికి అంటకుండా ఉంటుంది. తరువాత ఏలకులపొడిని వేసి, బాగా కలిపిన మొత్తం పిండినంతా గుడ్డమీద సుమారు అర అంగుళం మందాన వచ్చేటట్లు స్ప్రెడ్‌చేసి సర్దవలెను. తరువాత మనకు నచ్చిన ఆకారంలో ముక్కలుగా కోసి మరుగుతున్న నూనెలో వేసి దోరగా వేయించవలెను. ఈ పిండివంటను ఫ్రిజ్‌లో ఉంచకపోయినను ఒకటి రెండు రోజులు నిరభ్యంతరంగా నిలువ ఉంటుంది........




పడింది. చూచాయగా కబురు పెట్టింది కూడా. కాని ఎప్పుడైతే అనాథ శరణాలయం నుంచి ఓ ఆరు నెలల పాపను తెచ్చి పెంచుకుంటోందన్న విషయం వినబడేసరికి బిత్తరపోయింది. ఎవరో మగ స్నేహితుడు "పుణ్యాం" కట్టుకొని వుంటాడని అవాకులు చవాకులు ప్రేలటం తప్ప ఏమీ చెయ్యలేకపోయింది. ఆర్థిక చిక్కుల్లో పడిన మొగుడి తిట్లే మిగిలాయి దుర్గకి.

***

నా యవ్వనం అడవికాచిన వెన్నెల అయిందేమో కాని నా జీవితం కాదు... కాకూడదు అనుకొన్న మమత అనాథ శరణాలయం నుంచి ఎంతో ధైర్యంగా ఆరు నెలల ఆడపిల్లను తెచ్చుకొని "వెన్నెల" అని పేరు పెట్టుకొంది.

ఆ అడవిలో వెన్నెల విరగకాసింది.

న్యూజెర్సీ కథల పోటీలో రూ.1,000/-ల బహుమతి పొందిన కథ

# తట్ట బతుకులు

'శివాని'

బ్రాహ్మీ ముహూర్తం. గంగరావి కొమ్మల్లోని పక్షుల కిలకిలా రావాల మేలుకొలుపు. పిల్లగాలిలో తేలివస్తూన్న పొన్నపూల పరిమళం.

చంద్రబింబంలాంటి మోముపై సింధూర తిలక మద్దినట్టుగా పచ్చికపై రాలుతూన్న పారిజాత పుష్పాలు.

పసిడిరంగు పులుముకుంటూన్న తూరుపు వేకువలో మాయమైపోతూన్న మిణుకు మిణుకు తారకలు. బాలభానుడికి స్వాగతం పలుకుతూ వీడ్కోలు చెపుతూన్న వెన్నెల రేడు.

రోజూ లాగానే ఈ రోజు కూడా అలవాటైన ఆలాపనల మధ్య తెల్లవారుతూన్న మా ముంగిటిలో మరేదో కొత్త సందడి. మంచు పొరల మధ్య మాగాణిపంటలా గంగరావి కింద విందుకొచ్చిన వసంతం.

చూస్తూండగానే చెట్టు కొమ్మలకి వేలాడిన చింకి చీరలు. చింకి చీరల్లో కసరుగాయాలకు కథలు చెపుతూన్న రాలుగాయిలు.

చితుకూ-బొతుకూ పోగేసి తెస్తూన్న అయ్యలు. మూడురాళ్ళ పొయ్యిగా చేర్చి రాజేస్తూన్న అమ్మలు.

రోడ్డు వేస్తున్నారనే శుభవార్త మోసుకొచ్చిన పాలవాడు పెళ్ళి పందిట్లో సన్నీటి చిలకరింపులా కుళాయిలు కూడా వేస్తున్నారనే చల్లని మాట.

ఉదయభానుడి వెలుగురేకలు విచ్చుకునే వేళకి చెట్టు-చెట్టునా, పుట్ట-పుట్టగా వెలసిన 'తట్ట బతుకులు'.

'నాలుగు పాత బట్టలూ, మూడు మట్టి పిడతలూ, రెండు సిల్వరు గిన్నెలూ, ఓ చింకి చాపా; ఇదీ వాళ్ళ సంసారం.

ఇవన్నీ మూటగట్టి తట్టలో పెట్టుకుని ఎక్కడ మట్టిపని దొరికితే అక్కడికి తరలి పోవటం. ఏ చెట్టునీడో ఎండా-వానకు గూడుగా వలసపక్షుల్లా ఊళ్ళు పట్టుకు తిరగటం. ఇదీ వాళ్ళ బతుకువేటలోని జీవన బాట.

ఏదో తెలియని వేదన మనసుని మెలిపెడుతూన్న భావన. గుండెల్లో గుబులు పుట్టిస్తూన్న ఒంటరితనపు వైరాగ్యం. అంతటా అదోరకం శూన్యత. కాలంలో కదలికలేని స్తబ్దత.

"ఏమండీ! ఈ రోజుకింక పూజా-పునస్కారాలు లేవా?" అంటూన్న శ్రీమతి మాటలతో మౌనంగా లోపలికి నడిచాను.

మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటల సమయం. మచ్చుకి కూడా మబ్బు తునకల్లేని నీలాకాశం. మార్చిలోనే మండిపడుతూన్న సూరీడు.

వీధి ఆ కొసన మగవాళ్ళు పారలతో మట్టి తట్టలు నింపుతూంటే ఆడవాళ్ళు నెత్తికెత్తుకుని రోడ్డుమీద పరుస్తున్నారు.

చింకిచీర ఉయ్యాలలో గోలచేస్తూన్న పాల బుగ్గలు. వాళ్ళని ఊరడించలేక సతమతమవుతున్న చింపిరి జుత్తులు. ఆవేపున మర్రి ఊడలకు, పోటీలు పడుతూ వేలాడుతూన్న బొత్తాములేని చెడ్డీ వెధవలు. ఒకటే, అరా కుక్కి మంచాల్లో కాలాన్ని కరిగిస్తున్న ముసలి దగ్గులు.



ఎండా-వానా మినహాయింపులేని డ్యూటీతో, ఊరూ-వాడా కబుర్లు మోసుకొచ్చే పోస్ట్‌మాన్ రాకకై ఇంట్లోకీ, వీధిలోకీ కాలుగాలిన పిల్లిలా తిరుగుతోంది శ్రీమతి.

"ఎందుకోయ్! యెండనపడి అలా గిరికీలు కొడతావ్! నీ కొడుకులు ఉత్తరం రాసినా రాయకపోయినా నీ కోసం ఊళ్ళోని కబుర్లు మోసుకు రాకుండా ఉండదు కదా సూరీడు" అంటూ ఆమె మనసులోని అలజడిని తగ్గించే ప్రయత్నం చేశాను.

"అది కాదండీ! సంక్రాంతికి వస్తానన్న చిన్నోడు శలవు దొరకలేదంటూ రానే లేదు. ఉగాదికి వారం రోజులు ముందుగా పిల్లల్ని తీసుకొస్తానని రాసిన పెద్దాడి జాడ ఇంత వరకూ లేనే లేదు. రేపే కదండి ఉగాది. పిల్లలు తింటారని చేసిన సున్నుండలూ-జంతికలూ ఊరికే డబ్బాల్లో పడేదుస్తున్నాయి. ఏమిటో! ఉన్న ఇద్దరూ ఇక్కడ బ్రతుకు కరువైనట్టు దేశంకాని దేశంలో!"

"పోనీ, అక్కడన్నా ఒకరి కొకరు అండగా ఉన్నారా అంటే అదీ లేదు. చెట్టుకొకరు- పుట్టకొకరుగా వీడిటు ఫ్లోరిడాలోనూ వాడటు టెక్సాస్‌లోనూ, దూరపు కొండలు నునుపన్నట్టు ఏమిటో వీళ్ళ వ్యామోహం. ఇక్కడ లేని హంగులేవో అక్కడ పొందాలనే ఆరాటం తప్పితే."

"ఉన్న ఊరునీ-కన్న తల్లినీ వదిలి వీళ్ళక్కడ బావుకుంటున్నదేమిటో మరి! ఈ వయసులో నన్నేడిపించటం తప్ప. నా అన్నవాళ్ళు దగ్గర లేకపోయాక ఎన్ని హంగామాలుంటే మాత్రం ఆ లోటు తీరేదా" అంటూ దుఃఖంతో గొంతు పూడుకుపోగా కొంగుతో కళ్ళొత్తుకుంది శ్రీమతి.

మళ్ళా అదే స్తబ్ధత. కాలం కదలని అనుభూతి. పడక కుర్చీలో కనులు మూసి నేనూ, చాపమీద నడుం వాల్చి ఆమె!

"కాకిగూట్లో పిల్లలొచ్చినట్టున్నాయోయ్!" ఆమె మనసుని మళ్ళించే నా ప్రయత్నం.

"అయ్యయ్యో! మీకు చెప్పనే లేదు కదూ! పిచ్చిముండల కోసం ఓ ముద్దన్నం కూడా ఉంచాను" అంటూ నిదానంగా నడుం పైకి లేపింది శ్రీమతి.

"అన్నట్టు అందులో కోయిల పిల్లలు కూడా ఉన్నట్టున్నాయండీ!" నా మన

సుని ఊరడించే తనవంతు ప్రయత్నం.

'హమ్మయ్య!' ఘళ్ళ ఓ నెల రోజుల పాటు కాలంలో కదలిక తెచ్చిన కాకమ్మకు కృతజ్ఞతలు .

"అబ్బాయిగారి ఉత్తర మొచ్చిందమ్మా!" వాకిట్లో నుంచే సంబరంగా అరుచుకుంటూ వస్తూన్న పోస్ట్‌మాన్.

అందులో ఏముంటుందో తెలిసీ– తెగని ఆశతో విప్పుతుంది ఉత్తరం. పిచ్చితల్లికి రానూ–పోనూ ఖర్చే లక్ష రూపాయిలని తెలీదు పాపం.

"వీడికి కూడా రావటానికి వీలు కుదరటం లేదంటండీ! మళ్ళా సంక్రాంతికి ఇదరమూ కలిసి వస్తామంటూ రాశాడండీ. దూరాభారమ్మీద ఒకరి కొకరు తోడుగా రావటమే మంచిది కదండీ!"

ఇంకేదో చెప్పాలని తటపటాయిస్తున్న పోస్ట్‌మాన్ వైపు విషయమేమిటన్నట్టుగా చూశాను.

"మీతోపాటు రిటైరైన రామం మేష్టారు రాత్రి నిద్రలో పోయారంటండీ! కొడుకు కోసం హైదరాబాదుకి ఫోను చేస్తే ఆఫీసు పని మీద రాత్రే బొంబాయికి వెళ్ళాడు. వార్త బొంబాయికి పంపినా మనిషి దార్లో ఉంటాడు అన్నారంట. ఎంత లేదన్నా వచ్చేప్పటికి రేపు సాయంత్రమవుతుందని, అంతాకల్సి ఇప్పుడే శవాన్ని దహనానికి తీసుకెళ్ళారండీ. ఒక్కగానొక్క కొడుకు. చివరి చూపు దక్కనే లేదు" అంటూ విషాద ఛాయను మా ముంగిట్లో వదిలి వెళ్ళాడు.

మా మధ్య మాటల కందని మౌనం. మా చుట్టూ అలముకున్న స్మశాన వైరాగ్యం.

కాకిగూట్లో పిల్లలు ఎర్రని నోళ్ళు తెరిచి గోలగోలగా అరుస్తున్నాయి. అన్నమూ–నీరూ ముక్కునిండా కరుచుకుని నాలుగు పిల్లల నోట్లోనూ ఒకేసారి కూరేందుకు నానా హైరానై పోతోంది కాకమ్మ.

పనినుండి వచ్చిన తల్లులు చింకిచీరల్లోని పసిగుడ్డులని గుండెల్లో పొదువుకున్నారు.

వస్తూ వస్తూ అయ్యలు తెచ్చిన సానగారే మామిడి పిందెల కోసం పసివాడని కసరుగాయాలు పోట్లాట మొదలెట్టారు.

అవే చూస్తూన్న శ్రీమతి వాళ్ళని రమ్మని చేయి ఊపింది. ఒకళ్ళిద్దరు బెరుకు–బెరుగ్గా వచ్చారు. తలా ఒక సున్నుండా జంతికా కాగితాల్లో పెట్టి ఇచ్చింది. అది చూసిన మిగతా పిల్లలు కూడా ఒకరి వెనక ఒకరు నక్కుతూ వచ్చారు.

మా మనవళ్ళ కోసం చేసిన ఫలహారాలు పిల్లలందరికీ పంచుతూన్న మాతృత్వం. ఆమె కళ్ళల్లో వర్షిస్తూన్న అనురాగపు ఆవలి అంచు.

వాళ్ళ మొహాల్లో పంచభక్ష్య పరమాన్నాలూ ఆరగిస్తూన్న పరమానందం.

"రేపు మీరందరూ ఇక్కడే పండగ భోజనం చెయ్యటానికి రండిరా!" అంటూన్న అన్నపూర్ణ.

అర్థమయ్యీ అవనట్టుగా తలలూపుతూన్న ఆకలి కడుపులు. నాలో నిద్రలేచిన తత్వవేత్త.

బ్రతుకుకోసమే తరలి వచ్చిన బడుగు జీవులు.

బ్రతుకు బాటలో పయనమయ్యే బదిలీ బాబులు.

బ్రతుకు వేటలో ఎగిరిపోయే ప్రవాసాంధ్రులు.

అంతా వలసపక్షులే! అందరివీ తట్ట బతుకులే.

'పుడమి తల్లిని సేవించే పుణ్యమూర్తులవి తప్ప, హోదాలూ–హంగుల తేడాతో అన్నీ తట్ట బతుకులే!'

అక్షరాలా 'తట్ట బతుకులు' ప్రగతి పథంలో పసిడి బ్రతుకులు.

న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతినందినది




## ఏలా పాడనురా

ఏలా పాడనురా...... బాబా
ఈ లోకులు నను గేలి సేయగ //ఏలా//
నిన్ను వేడుచు నిను కొనియాడుచు
నే పాడగ నాకానందమైనా

భావమె జీవముగా గురుతించక
ఈలోకులు నను గేలి సేయగ //ఏలా//

'శ్రీ' రాగమునూ 'కాళ' తాళము
'హస్త' శృతినీ తెలియలేక
శృతి తప్పెననీ గతి తప్పెననీ
రాగము తప్పని గేలి సేయగ //ఏలా//

నీవే నా శృతి నీవే నాగతి
నీపైనే మతి హే జగతీపతి
నీ అనురాగమె నా రాగమురా
వేగముగా భవరోగము బాయగ //ఏలా//

'లయ' నాకేలయ? దయ కావాలయ
పాలయ పాలయ హే కరుణాలయ
శృతి, గతి, రాగమయుడవు నీవే
స్థిరముగ నామది నిలువనిదే ఇక...//ఏలా//

– మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ.

## సఖి.....

ఒకరి కౌగిలిలో ఒకరు ఒదిగి యుండి
పిడికిళ్లతో వసంతాలు పిండి
తన్మధుర తన్మయీ భావ విమలరసము
ప్రత్యణు వక్షమ్ముపై అత్తరుగా
పులుము నపుడు–
సుగంధ బంధురమ్మౌ ఈ సుందర ప్రకృతి
మల్లె పానుపై మనల పిలుచు నపుడు–
సఖీ ! ముకురసన్నిభ ముఖీ !
నీ కనుపాపలందు
విరితూపు సంధించి, చెఱకు విల్లెక్కుపెట్టి
సరస సమరాభిరాముండు మన్మథుండు,
అలక నవ్వుల సాక్షాత్కరించు !
అశోక సుమ శరాఘాతంబు చేత
నింగి విహరించు నా మనో విహంగమమ్ము,
తేనె కన్నీటితో–
నీ గుండె తోటలో
కూలిపోవు– అనుకూలించిపోవు !!.ఆచార్య తిరుమల
Hyderabad, AP

# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307

Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*

**PACIFIC CONTRACTS, INC.**

*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*

**INT'L TEL. & COMMUNICATIONS**

*JERSEY CITY, NEW JERSEY*

# సంగీత శ్రీనివాసం

శ్రీమతి ద్వారం వి.జె. లక్ష్మి, Visakhapatnam , AP

'వినా వేంకటేశం ననాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ!'

—అంటూ కళ్యాణమూర్తిగా వెలసిన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని తలుచుకోని వారుండరు అంటే కించిత్తైనా అతిశయోక్తి కాదు. కేవలం భారత దేశంలోనే కాక యావత్ప్రపంచం అంతా స్వామివారి దర్శన భాగ్యంకోసం తపిస్తూంటారు. ఆ భాగ్యం పొందగానే జన్మతరించినట్టు పునీతులౌతారు.

వివిధమైన భక్తి మార్గాల్లో దైవదత్తమైన 'సంగీత మార్గాన్ని' ఎన్నుకొని ఆ బాటలో భగవంతుణ్ణి ధ్యానించి ఆయనను చేరిన పరమ భక్త శిఖామణులైన సంగీత వాగ్గేయకారులెందరో ఉన్నారు.

సంగీతపరంగా పరిశీలిస్తే, అతి ప్రాచీన తమిళ సాహిత్యమైన 'శిలప్పదికారమ్' గ్రంథంతో, నాలాయిర ప్రబంధం, ఆళ్వారుల పాటల్లో స్వామివారి స్తుతి ఉంది.

'వేంకటాద్రి సమస్థానం బ్రహ్మాండే నాస్తి కించన
వేంకటేశ సమోదేవో న భూతో న భవిష్యతి'

అని తిరుమలనగరాన్ని భూమిమీద వెలసిన 'కలియుగ వైకుంఠం'గా భావించిన వాగ్గేయకారులు శ్రీ వేంకటేశ్వర స్వామిపై ఎన్నో సంగీత రచనలను రచించారు.

ఇంతేకాదు, నేటికీ శ్రీ స్వామివారి ఆలయంలో జరిగే శ్రీవారి సేవలన్నింటికీ సంగీత గాత్ర వాద్యాల సునాదం తోడై దేవాలయంలో సంగీత ప్రాధాన్యతను, స్వామివారి సంగీతంలోలత్వాన్నీ స్పష్టం చేస్తాయి.

'సుప్రభాత' సేవలో స్వామివారిని మేలుకొలిపే శ్లోకాల్లోని సంగీత ప్రస్తావనలను గమనిద్దాం.

'తంత్రీ ప్రకర్ష మధుర స్వనయా విపంచ్యా
గాయత్యనంత చరితం తవ నారదోపి
భాషా సమగ్రమ సకృత్కర చారురమ్యం
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్!'

– 'విచిత్రమైన తంత్రులన్నీ మధురనాదము చేయుచుండగా తన విపంచి వీణను మీటుతూ, మనోహరంగా చేతులను ఆడించుచూ, భక్త నారదముని భాషా సమగ్రమైన మీ అనంత చరితాన్ని గానము చేయుచున్నాడు. శేషాద్రి శేఖర విభో! నీకు సుప్రభాతమగుగాక!'

'భృంగావళీచ మకరంద రసానువిద్ధ
ఝంకారగీతనినదైః సహ సేవనాయ
నిర్యాత్యుపాంత సరసీ కమలోదరేభ్యః
శేషాద్రి శేఖర విభో తవ సుప్రభాతమ్!'

– 'పూదేనియలనాస్వాదించి ఝుంకార గీతికా ధ్వనులతో తుమ్మెదలు సరస్సులందలి కమలములనుండి నిను సేవించుట కొరకై ఎగిరి వచ్చుచున్నవి. శేషాద్రి శేఖర విభో! నీకు సుప్రభాతమగుగాక!'

'పద్మేశమిత్ర శతపత్ర గతాళి వర్గాః
హర్తుం శ్రియం కువలయస్య నిజాంగ లక్ష్మ్యాః
భేరీనినాద మివ బిభ్రతి తీవ్రనాదమ్
శేషాద్రి శేఖర విభోతవ సుప్రభాతమ్!'

'పద్మవల్లభుడైన సూర్యదేవునికి ప్రియమైన శతపత్ర కమలాల నుండి తుమ్మెదల దండు ఝుంకారము చేయుచు వచ్చుట, తమ దేహకాంతి చేత నల్ల కలువలయొక్క కాంతిని అపహరించుటకు తీవ్రమైన భేరీనాదము చేయుచు వచ్చుచున్నవా అనునట్లు వున్నవి. శేషాద్రి శేఖరవిభో! నీకు సుప్రభాతమగుగాక!'

శ్రీ వేంకటేశ్వర స్తోత్రంలో,

'కలవేణు రవావశ గోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్
ప్రతివల్లవికాభి మతాత్సుఖదాత్
వసుదేవసుతాన్నపరం కలయే!'

'ఓ శ్రీకృష్ణమూర్తీ! మనోహరమైన నీ వేణుగానముతో పరవశలైన గోపికలు వేలాదిగా నీ చుట్టూ ఉందురు. కోటి మన్మధలావణ్య రూపుడవై గోపికలకు సుఖమునిచ్చే ప్రీతికరుడవైన వసుదేవకుమారా! నిన్ను తప్ప వేరెవ్వరిని నేనెరుగను.'

పై శ్లోకాలన్నింటిలో సంగీత వాద్యాల, సునాదాల ప్రసక్తి కమనీయంగా పేర్కొనబడడం మనకు సుస్పష్టమౌతున్నవి.

స్వామివారిపై అనేక శతకాలతోపాటు సంగీత పరంగా 'అలమేలు మంగా విలాసము' అనే యక్షగానం కూడా ఉన్నది.

శ్రీస్వామివారిని తమ కృతి(రచనా) మాలలతోనలంకరించిన వాగ్గేయకారులెందరో మన పవిత్ర దేశంలో జన్మించారు. ఇది మనకెల్ల ప్పుడూ గర్వకారణమైన విషయం. ఈ వాగ్గేయకారులు వివిధరకాలైన సంగీత రచనలతో రంగురంగుల పుష్పాల మేలుకలయికగా స్వామివారిని మాలాలంకృతుడిని చేశారు. ఉదాహరణకు

ఆళ్వారులు – పాశురాలతో,
అన్నమాచార్యుడు – సంకీర్తనలతో,
పురందరదాసు మొదలైన దాసకూటమికి చెందినవారు
– దేవరనామాలతో,
త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితర్, శ్యామశాస్త్రి
– కృతులతో, కీర్తనలతో

రామస్వామి దీక్షితర్, స్వాతి తిరునాళ్, సుబ్బరాయశాస్త్రి, మానాంబు చావడి వేంకట సుబ్బయ్యర్, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్, వీణ కుప్పయ్యర్, తిరువొత్తియూర్ త్యాగయ్యర్, ముత్తయ్య భాగవతార్, పాపనాశం శివన్, మైసూర్ వాసుదేవాచార్, మైసూర్ సదాశివరావు, ధర్మపురి సుబ్బరాయర్, వీణ శేషన్న, పల్లవి గోపాలయ్యర్, తిరుపతి నారాయణ స్వామి మొదలైనవారు
– వర్ణం, కృతి, పదం, జావళీ, తిల్లానాలనే వివిధ సంగీత రచనా సుమాలతో స్వామిని ఆరాధించేరు.

ఈ భక్త వాగ్గేయకారుల జీవితాల్లో స్వామిని సందర్శించిన సంఘటనలు, కష్ట సమయాల్లో స్వామి వారందరినీ ఆదుకొన్న సంఘటనలు ఎంతో హృద్యంగా నిలిచాయి.

మున్ముందుగా పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు అన్నమాచార్యుడు. చిన్ననాటనే ఇల్లువదలి స్వామిని దర్శించాలనే కాంక్షతో స్వామివారి కొండనెక్కుతున్న అన్నమయ్య దారిలో సొమ్మసిల్లగా, అలమేలుమంగమ్మ తల్లే స్వయంగా వచ్చి భోజన సదుపాయం చేసి, ఆ బాలుడు అలసిపోకుండా కాపాడారుట. అన్నమయ్య స్వామివారి

సేవలోనే తన జీవితాన్ని గడుపుకున్న భాగ్యశాలి. ఆయన నాడు స్వయంగా ప్రతిదినమూ చేయించిన 'కళ్యాణోత్సవాల సేవ' ఈ నాటికీ, ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచివుంది, వుంటుంది. నేడుకూడా అన్నమాచార్యుల వారి తరువాత తరాలవారు సంప్రదాయంగా వంశపారంపర్యంగా ఆ సేవలో పాల్గొంటున్నారు. ఇది అన్నమయ్య చేసుకున్న పుణ్యం, ఆ వంశంవారి భాగ్యఫలం. శ్రీఅయ్యవారి, శ్రీఅమ్మవారి దేవాలయాల్లో 'ఊంజల్ సేవా'సమయాల్లో అన్నమయ్య కీర్తనలు గానం చేసే సంప్రదాయం నేటికీ ఉన్నది. 32,000 సంకీర్తనలతో స్వామిని కొలిచిన అన్నమయ్య వాగ్గేయకార ముద్ర 'వేంకటేశ', 'వేంకటాద్రి', 'వేంకటాచల', వంటి 'వేంకట' ముద్రలతో కన్పట్టుతుంది.

జన బాహుళ్యంలో సుపరిచితాలైన అన్నమయ్య కీర్తనలు కోకొల్లలు.

చాలదా హరినామ సౌఖ్యామృతము తమకు
చాలదా హితవైన చవులెల్ల నొసగు
ఇది ఒకటి హరినామ మింతైనా చాలదా
చెదరకీ జన్మములో చెరలు విడిపించ
మదినొకటి హరినామ మింతైనా చాలదా
పదివేలు నరక కూపముల వెడలింప ||చాలదా||

తగు వేంకటేశు కీర్తనమొకటి చాలదా
జగములో కల్పభూజమ్ము వలెనుండ
ఒగిసి ఈ విభుని దాసుల కరుణ చాలదా
నగవు చూపులను ఉన్నతమిపుడు చూప ||చాలదా||

– అంటారు అన్నమయ్య

'కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు', ' అదివో అల్లదివో శ్రీహరివాసము', ' నారాయణతే నమో నమో', 'ఎంతమాత్రమున నెవ్వరు తలచిన', 'ఇతనికంటె ఘనులిక లేరు', ఇలా వందలాది కీర్తనలు సుప్రసిద్ధాలు.

ప్రత్యేకంగా బ్రహ్మోత్సవాల సేవకోసం అన్నమయ్యనుండి వెలువడ్డ ఈ కీర్తనలు ఎంత హృద్యంగా ఉన్నాయో!

ప|| భోగీంద్రులు మీరు పోయిరండు
వేగగ మీదటి విభవాలకు||
చ|| హరుడా పోయిరా అజుడా నీవును పోయి
తిరిగిరా మీదటి తిరునాళ్ళకు
సురలూ మునులును భూసురులూ పోయిరండు
అరవిరి ఇన్నాళ్ళు అలసితిరి||
చ|| జముడా పోయిరా శశియూనీవును పోయి
సుముఖుడివైరా సురల గూడి
గుములై దిక్పతులు దిక్కులకు పోయిరండు
ప్రమదాన ఇన్నాళ్ళు బడలితిరి
చ|| నారద సనకసనందనాదులు
భూరి విభవముల పోయిరండు
దూరముగ పోకయిట్టె తొరలి వెంకటగిరి
చేరియునిట్లనె సేవించుడీ||

ఇటువంటిదే ఇంకొక సంకీర్తన–

ప|| తిరుమలవీధుల మెరసి దేవదేవుడు
గరిమల మించిన సింగారములతోడను||
చ|| తిరుదండెలపై నేగి దేవుడిదే తొలినాడు
సిరుల రెండవనాడు శేషునిమీద
మురిపేనా మూడోనాడు ముత్యాల పందిరిక్రింద
తొలినాలుగోనాడు పూవుకోవెలలోనూ||
చ|| గ్రక్కున ఐదవనాడు గరుడునిమీద
ఎక్కెను ఆరవనాడు ఏనుగుమీద
చొక్కమై ఏడోనాడు సూర్యప్రభలోనను
ఎక్కును తేరును గుఱ్ఱమెనిమిదోనాడు||
చ|| కనకపుటందలము కదిపి తొమ్మిదోనాడు
పెనచి పదోనాడు పెండ్లిపీట
ఎనసి శ్రీవేంకటేశుడింత అలమేల్మంగతో
వనితల నడుమనూ వాహనాలమీదనూ||

ప్రతి కీర్తన ఒక ఆణిముత్యంగా వెలువడింది అన్నమయ్య నోట – శ్రీవారి, అమ్మవారి కృపాకటాక్షాలవల్ల. శృంగార, ఆధ్యాత్మిక, వేదాంత తత్వాలతో ఈ కీర్తనలు భాసిల్లాయి.

కర్నాటక సంగీత పితామహుడిగా, ఆదిగురువుగా సంగీత ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోయిన పురందరదాసు 4,75,000 కీర్తనలతో భగవంతుణ్ణి కొలిచిన మరో కారణజన్ముడు. ఈయన రచనలను 'దేవరనామాలనీ', 'పదగళు' అనీ అంటారు.

'దురితవ్రాతలెల్లను
బరిమార్చెడి హరిగుణములబాడుచునెపుడున్
బరవశుడై వెలయు పురం
దరదాసుని మహిమలను దలచెద మహిలోన్'

పురందరదాసు గొప్పతనాన్ని గూర్చి 'ప్రహ్లాద భక్తి విజయం'అనే రచనలో త్యాగరాజస్వామి చెప్పిన మాటలివి.

వేంకటేశ్వరుని సేవించి, వరప్రసాదంగా కల్గినందువల్ల పురందరదాసుకు తల్లిదండ్రులు 'వరదప్ప శ్రీనివాస' అని నామకరణం చేశారట. తిమ్మప్ప, శీనప్ప, తిరుమలయ్యప్ప అని కూడా పిలుస్తుండేవారు.

స్వామి మహిమ ఈ కారణజన్ముని మీద కూడా కలిగింది. యుక్త వయస్సులో శీనప్ప కోట్లాది ధనాన్ని ఆర్జించి మిక్కిలి పిసినారిగా ఉండేవాడు. ఈయన భార్య సరస్వతీబాయి గొప్ప భక్తి ప్రపత్తులు, దానధర్మాలు, ఆధ్యాత్మిక చింతనలు కలిగిన వ్యక్తి. ఆమె గుణానికి భగవంతుడు మెచ్చి శీనప్పకు కనువిప్పు కల్గిస్తాడు. అప్పటినుండి భగవద్దాసుడై 'పురందరదాసు'గా భక్తితత్వాన్ని తన రచనల ద్వారా ప్రజానీకానికి అర్థమయ్యేటట్టు ప్రచారం చేశాడు. ఈయనను నారదాంశ సంభూతుడిగా భావిస్తారు. అనేకమైన లక్షల సంఖ్యలోగల వీరి దేవరనామాలలో ఒకటి, రెండు కృతుల్ని తలచుకుందాం.

ప|| వెంకటాచలనిలయం వైకుంఠపురవాసం
పంకజనేత్రం పరమ పవిత్రం శంఖచక్రధర చిన్మయరూపం||
చ|| అంబుజోద్భవ వినుతం అగణితగుణధామం
తుంబురు నారద గాన విలోలం||

ఇటువంటిదే–

ప|| పన్నగాద్రిపతి నమగెనీ గతి
ఎంబువ మతియరితు ఈ స్థితి||
అ|ప|| వైకుంఠవాస వరమందహాస భక్తరుల్లాస లక్ష్మీమవిలాస
మానవ వేష మంజుళ భాష వినుత విశేష కౌస్తుభభూష||
చ|| శంకినుతిరలు సాకువ భావ
సంఖ్యయుబల్ల పురందర విఠల||

'పన్నగాద్రవాస! నీవేగతియని మదిలో నమ్మినాను. లక్ష్మీమరమణ! భక్తవరద! మందహాస! వైకుంఠవాస! మానవవేష! తేనెవలె పలుకు కౌస్తుభాభరణుడగు నిన్ను స్మరించుచుండగా పురంధర విఠలుడవగు నీకే నన్ను కాపాడుట తెలియును.'

సంగీత త్రిమూర్తులలో మొదటివాడైన త్యాగరాజస్వామి జీవితంలో కూడా శ్రీవేంకటేశ్వరుని కృపకలిగిన మధుర సంఘటన ఉన్నది.

తన శిష్యులలో కూడి త్యాగరాజస్వామి తిరుపతి వచ్చి, ఏడు కొండలూ ఎక్కి, స్వామివారి దర్శనానికి వచ్చిన సమయానికి

తిరువారాధనకో, ఆరగింపువేళ యౌటవల్లనో, తెరవేయబడినదట. త్యాగరాజస్వామి బాధతో, శ్రీవారిని చూడాలనే తపనతో, ఆల స్యమేమాత్రమూ భరించలేక, 'ఓ స్వామీ! తిరుపతి వేంకటరమణా! నాలో మత్సరమనే తెరను తొలగించు తండ్రీ!' అని ప్రార్థించారట. ఆ వెంటనే తెర తొలగించి స్వామి తన దర్శన భాగ్యమిచ్చేరట త్యాగరాజ మహాభక్తుడికి.

ఈ కీర్తనలో త్యాగరాజస్వామి తనలోని చెడు లక్షణాలను పోగా ట్టమని వెంకటాశ్వరుణ్ణి కోరడం, పరమ భాగవతోత్తముడిగా ఆయన ఆత్మసాక్షాత్కారం గావిస్తుందంటే అతిశయోక్తికాదు.

గౌళిపంతురాగం – ఆదితాళం

ప॥ తెరతీయగరాదా నాలోని
తిరుపతి వేంకటరమణ మత్సరమును ॥తెర॥

అ॥ప॥ పరమపురుష ధర్మాది మోక్షముల
పారద్రోలుచున్నది నాలోని ॥తెర॥

చ॥ వాగురయని తెలియక మృగ మదగణములు
వచ్చి తగులు రీతియున్నది
వేగమె నీ మతము ననుసరించిన
త్యాగరాజనుత మదమత్సరమును ॥తెర॥

చ॥ మత్స్యము ఆకలిగొని గాలముచే
మగ్నమైన రీతియున్నది
అచ్చమైన దీపసన్నిధిని మరు
గిడబడి చెఅచినట్లున్నది ॥తెర॥

చ॥ ఇరవొందగ భుజియించు సమయమున
ఈగ తగులు రీతియున్నది
హరిధ్యానము సేయువేళ చిత్తము
అంత్యజువాడకు బోయినట్లున్నది ॥తెర॥

ఇంకొక కీర్తనలో యోగుల హృదయములో నివసించు వాడును, శేషాచలమునందు నెలకొనినవాడును ఐన శ్రీ వేంకటేశ్వరుని వైభ వాన్ని పొగుడుతూ 'నిన్ను చూచుటకు పదివేలకన్నులు కావలెనయ్యా! స్వామీ! ఓ వేంకటేశా!' అని భక్తితో అన్నారు త్యాగరాజస్వామి.

మధ్యమావతిరాగం – ఆదితాళం

ప॥ వెంకటేశ నిను సేవింపను పది
వేలకనులు కావలెనయ్యా ॥వెంకటేశ॥

అ॥ప॥ పంకజాక్ష పరిపాలిత మునిజన
భావుకము దివ్యరూపమును కొన్న ॥వేంకటేశ॥

చ॥ ఎక్కువ నీవని దిక్కులబొగడగ
అక్కఅగొని మదిసొక్కి కనుంగొన
నిక్కము నీవే గ్రక్కున బ్రోవుత
శుక్కున మెరసే చక్కతనము గల ॥వెంకటేశ॥

చ॥ ఏనోము ఫలమో నీనామామృత
పానము అను సోపానము దొరికెను
శ్రీనాయక పరమానంద నీ సరి
గానము శోభాయమానాంఘ్రులు గల ॥వెంకటేశ॥

చ॥ యోగిహృదయ నీవేగతియను జన
భాగధేయవర భోగీశ శయన
భాగవతప్రియ త్యాగరాజనుత
నాగాచలముపై బాగుగ నెలకొన్న ॥వేంకటేశ॥

ఇంకొక కీర్తనలో 'నిన్ను చూడని బ్రతుకొక బ్రతుకా? సత్సంగతి లేని జీవనము ఇతరులను బాధించుటకు తప్ప వేరే ప్రయోజనం లేనిది. అటువంటి జన్మ నాకు వద్దు, నన్ను కరుణించి దర్శనమివ్వు తండ్రీ!' అని వినతాసుత వాహనుడైన వేంకటేశ్వరస్వామిని త్యాగరాజస్వామి ప్రార్థించారు.

జయంతసేన రాగం – రూపకతాళం

ప॥ వినతాసుత వాహన శ్రీరమణా
మనసారగ సేవించెద రామా॥

అ॥ప॥ నిను సారెకు జూడని బ్రతుకేలా
మనుజుల నేరెడు జీవనమేలా॥

చ॥ మతబేధమును శకనాస్తిక స
మ్మత వాక్కులు బల్కుట సుఖమా
క్షితిలో సత్సంగతి సౌఖ్యము పా
లిత త్యాగరాజ అమర పూజిత॥

'సాధించెనే ఓ మనసా' అనే ఆరభిరాగ పంచరత్నంలో త్యాగయ్య–
శ్రీ వేంకటేశా స్వప్రకాశ సర్వోన్నత సజ్జనమానస
నికేతన కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత
హరే యనుచునే పొగడగా త్యాగరాజ గేయుడు
మానవేంద్రుడయిన రామచంద్రుడు సమయానికి
తగు మాటలాడెనే! – అన్నారు.

సంగీతత్రిమూర్తులలో రెండవవారైన శ్రీముత్తుస్వామి దీక్షితర్ అప రిమితమైన వేదశాస్త్ర పురాణాగమ, సంగీత, సాహిత్య, యంత్ర, మంత్ర, జ్యోతిషాదిశాస్త్రాలలో ద్రష్ట. వాగ్గేయకారులందరిలో ఎక్కువగా క్షేత్ర పర్యాటనం చేసి, ఆయా క్షేత్రాల్లోని దైవాలందిరిమీద కృతులు రచించినవారు దీక్షితర్.

శ్రీ వేంకటేశ్వరుని చల్లని చూపును ఎంతో మనోహరంగా, మృదు మధురంగా 'వెంకటేశ నయనం' అని చంద్రుడితో పోల్చారు. తన 'చంద్రం భజమానస' అనే నవగ్రహకృతిలో. చంద్రుడంతటి చల్లని కరుణా వీక్షణం కల్గినవాడని ఆ తండ్రిని కొనియాడారు.

ప్రౌఢ సంస్కృత భాషలో రచించిన వీరి కృతులు ఎంతో ప్రచా రంలో ఉన్నాయి.

సురటిరాగం – ఆదితాళం

ప॥ శ్రీ వేంకట గిరీశమాలోకయే
వినాయక తురగారూఢం॥

అ॥ప॥ దేవేశ పూజిత భగవంతం
దినకర కోటి ప్రకాశవంతం
గోవిందం నతభూసుర బృందం
గురుగుహానందం ముకుందం

చ॥ అలమేలుమంగా సమేతం
అనంత పద్మనాభ మతీతం
కలియుగ ప్రత్యక్ష విభాతం
కంజజాది దేవోపేతం॥

॥చ॥ జలధర సన్నిభ సుందరగాత్రం
జలరుహ మిత్రాబ్జ శత్రునేత్రం
కలుషాపహ గోకర్ణ క్షేత్రం
కరుణారస పాత్రం చిన్మాత్రం॥

పద్మావతీరమణున్ని కొలుస్తూ ఇంకొక రచన –

పూర్ణచంద్రికరాగం — ఆదితాళం

ప॥ శంఖచక్రగదాపాణిమహం వందే శ్రీ
శార్ఙనందక కౌస్తుభ ధారణం ।

అ॥ప॥ పంకేరుహచరణం। పద్మావతీ రమణం।
సంకటాపహరణం। సదాభక్తభరణం।

వ॥సా॥ కుంకుమ పంకిల గాత్రం। పంకజ విశాలనేత్రం।
శంకర సన్నుతి పాత్రం। వేంకటవరద క్షేత్రం।

చ॥ గజేంద్ర సంరక్షణం। గరుడవాహ విచక్షణం।
అజేంద్రాది విలక్షణం। అమృత సారభక్షణం।
అజామిళ ప్రభృత్యనేక దాసాలి సంతరణం।
భజే పూర్ణ చంద్రికాంగ గురుగుహాంతః కరణం।

వ॥సా॥ కుజాదిగ్రహవిదితం। విరాజనదీ తటస్థితం।
సజాతీయాదిరహితం। నిజానంద బోధహితం।

నిత్యకళ్యాణవసంతోత్సవ ప్రియకరునిగా, భూవైకుంఠపతిగా శ్రీ వేంకటేశ్వరుణ్ణి స్తుతించిన కీర్తన —

కళ్యాణవసంతరాగం — ఆదితాళం

ప॥ శ్రీవేంకటేశం భజామి సతతం।
శ్రితజన పరిపాలం। గానలోలం।

అ॥ప॥ శ్రీభూమిజా రమణం, భవతరణం।
నామ తీర్థరూపం భూవైకుంఠపతిం।

చ॥ చంద్ర పుష్కరిణీ తీరవిహారం। ఇంద్రాది దేవపాదపూజితం।
శ్రీభూదేవీ సహిత నిత్య కళ్యాణ వసంతోత్సవ ప్రియకరం।

మ॥సా॥ శంఖ చక్రధరం। శంఖనాదప్రియకరం।
గోవిందం, విధి గురుగుహాది।
పూజితాత్మపదం। కలియుగ ప్రసన్నం।

శేషాచలనాయకుణ్ణి మందహాసవదనుడిగా కీర్తించిన కృతి —

ధాళివరాళిరాగం — మిశ్ర ఏకతాళం

ప॥ శేషాచలనాయకం భజామి వి
శేష ఫలప్రదాయకం।

అ॥ప॥ భాషారమణ ప్రభృత్యశేషామర నుత కౌస్తుభ
భూషాలంకృత బహుతర వేషాత్మకవిగ్రహం।

చ॥ మందహాసవదనం। స్వా చ్ఛంద హృదయ సదనం।
సుందరజితమదనం। ము కుందం, మధుసూదనం। అర
వింద పత్రనయనం। గో విందం నారాయణం। సుర
బృందసత్కృతాధ్యయనం। నందనారాయణం। పు—

వ॥సా॥ రందరాది దిక్పాలసి నందనాది మునివరాళి
వందితమభినవ గురుగుహా। వందితమనంత కీర్తిం।

రెండు, మూడు భాషల్లోని పదాలతో అర్థవంతంగా సాగే రచనను 'మణిప్రవాళం' అని అంటారు. ఇట్టి మణిప్రవాళరచనగా ఆర్తితో సాగిన ఈ రచనను గమనిద్దాం —

కాపిరాగం — ఆదితాళం

ప॥ వేంకటాచలపతే నిను నమ్మితి
వేగమే నను రక్షింపుమయ్యా।

అ॥ప॥ పంకజాసన ప్రముఖాది వినుత
పదము నాశ్రయించిన వారికెల్ల।

మ॥సా॥ సంకటములు దీర్చి సంపదలిచ్చి మంగళం।
పొరుందియ పులివళత్తిర్పిళంగుం।

చ॥ శ్రీనివాస, శేషాచలమునుంచి,
శీఘ్రమ్‌వందు, అంధుని కఠీష్టదాన
మొసగి, గోకర్ణ క్షేత్రములో నెలకొని, మృకండు మునీశు
మొదలాన భక్తానాం। అభయ వరప్రదాన చతురం। మాపతే
దయానిధే ప్రత్యక్షముగా, నిందమానిలత్తళ్। నిన్ మహిమై యనేకం।

మ॥సా॥ వానవర్వణం గుం వాసుదేవనే।
వాంఛితార్థ ఫలమిచ్చు వరదనే।
దీనరక్షక, పీతాంబరధర।
దేవదేవ గురుగుహన్మానవ।

శ్రీవేంకటేశ్వరస్వామి వారి సమారాధనా సమయంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడు ముందుగా ప్రవచించినట్లే శ్యామాశాస్త్రి జననం జరిగింది. అందుకే తల్లిదండ్రులు ఈయనకు 'వెంకట సుబ్రహ్మణ్యం' అని నామకరణం చేశారు. సంగీత త్రిమూర్తులలో మూడవవారు శ్యామాశాస్త్రి దైవాంశ సంభూతుడైన శ్యామాశాస్త్రి సంగీత చరిత్రలో అద్భుతమైన రచనా పాటవంలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

తిరువాన్కూరు సంస్థానాన్ని పాలించిన స్వాతి తిరునాళ్ మహారాజు స్వయంగా గొప్ప విద్వాంసుడు సంగీత త్రిమూర్తులకు ఈయన సమకాలికుడు. అతిచిన్న వయసులోనే అమితమైన పాండిత్యాన్ని సంపాదించిన ఈయన రచనలు ప్రత్యేకమైన బాణీలో ఉండడం గమనార్హం.

ఆరభిరాగం — ఆదితాళం

ప॥ శ్రీరమణ! విభో! కలయామి భవన్తమయే
శ్రితపాలనలోలుప! మాధవ।
నాగభీతిహర! నాగభోగశయ! ॥శ్రీరమణ॥

అ॥ప॥ భూరికరుణాకర! పూతనాశకటధేనుకాదిహర!
వేణుగానపర! చారుపింఛధర! ॥శ్రీరమణ॥

చ॥ రామసోదర! దురితసమూహావి—
రామమటుతమ! జలరుహనయన! ని
కామ మృదుహాస! నిరుపమ తమ! వన
దామ విలసిత కంధర! బలతర
భౌమవారిద సమీరణ! సువదన!
పద్మనాభ! ధరచక్రవరయుత! ॥శ్రీరమణ॥

దీనజనశరణునిగా సంభోదిస్తూ ఇంకో కీర్తనలో —

కేదారరాగం — చాపుతాళం

ప॥ సరసీరుహనాథ! మాంపాహి శ్రీ।
సరసీరుహనాథ! మాంపాహి శ్రీ।

అ॥ప॥ పరమ పావన చరిత! కరుణా
భరిత సురముని నికర! జయజయ!॥

చ॥ గరుడాసన! కరుణజితాంభో—
ధర! దీనజనశరణ!
దరవరోపమితగళ! లోక—
దారసుతవిముఖాశయాలయ!
గోపసముదయ పరివృత!

కాంతవన విహారణ! బల—
దేవయుత! నరకదమన!॥

సంగీత శిరోమణి రామస్వామి దీక్షితర్ కర్ణాటక సంగీత చరిత్రలో కడుభాగ్యశాలి. ముత్తుస్వామి దీక్షితర్, చిన్నస్వామి దీక్షితర్, బాలస్వామి దీక్షితర్ల వంటి సుపుత్రులను కన్న అదృష్టవంతుడైన తండ్రి. తాను స్వయంగా ఖ్యాతిగాంచిన ఉత్తమ వాగ్గేయకారుడు. తన కుమారుడైన చిన్నస్వామి దీక్షితర్కు కంటిచూపు పోయిన సమయంలో వేంకటేశ్వరస్వామిని వేడుకొంటూ 'ఇంకా దయ రాకున్నను' అనే కీర్తనను గానం చేసినారట. ఆ స్వామి కరుణవల్ల పోయిన కంటిచూపు తిరిగి వచ్చిందట చిన్నస్వామికి.

భాగ్యశాలి సుబ్బరాయశాస్త్రి శ్యామశాస్త్రులవారి కుమారుడు, త్యాగరాజస్వామివారి ప్రియశిష్యుడు. తన సంగీతరచనలలో గురువైన త్యాగరాజస్వామిని మెప్పించిన ఘనుడు, గొప్ప వాగ్గేయకారుడు. అపురూపరాగము, మిక్కిలి రక్తిరాగము ఐన అమీర్కళ్యాణిలో 'వేంకటశైలవిహార' కృతిని వేంకటేశ్వరుని పై రచించారు సుబ్బరాయశాస్త్రి.

సంగీతత్రిమూర్తుల తరువాత కాలంలోగల సంగీత రచనలలో 'వర్ణం' ఎక్కువ ప్రచారంలోనికి వచ్చింది. 'వేంకటేశ' ముద్రతో వర్ణాలు రచించినవారిలో మానాంబుచావడి వేంకటసుబ్బయ్యర్, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్, పల్లవి గోపాలయ్యర్, 'శ్రీనివాస' ముద్రతో రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ మున్నగువారు ముఖ్యులు.

హంసధ్వని రాగవర్ణం — ఆదితాళం
— మానాంబుచావడి వేంకటసుబ్బయ్యర్ రచన

ప॥ జలజాక్ష నిన్నెడబాసి చాల మరులుకొన్నదిర॥

అ॥ప॥ చెలియనేలరావదేమిరా చెలువైన శ్రీవేంకటేశ॥

చ॥ నీసాటి దొరనేగానర॥

పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ రచనల్లో వర్ణాలు, కృతులు, జావళీలు, తిల్లానాలు కూడ మిక్కిలి ప్రచారంలోనికి వచ్చాయి. 'వరద వేంకటేశ', 'ఆదివేంకటేశ', 'వేంకటేశ' ముద్రలతో వీరు అనేక రచనలు చేసి, త్యాగరాజ ముఖ్య శిష్యులలో ఒకరిగా ప్రీతిపాత్రులైనారు.

కానడరాగవర్ణం — ఆదితాళం

ప॥ సామి ఇది వేళగాదురా
సద్దుసేయకురా

అ॥ప॥ ఏమోయని ఎంచకు శ్రీవేంకటేశ
ఈ మేను నీసొమ్ముగాద॥

చ॥ దాని దీనివలె నన్నెంచకు॥

కమనీయ శుభగాత్రునిగా స్వామిని వర్ణించే ఈ అపురూప రాగకీర్తన

సింధుమందార రాగం — ఆదితాళం

ప॥ కరుణించుటకిదె సమయమయ్యా
కరిరక్షక నాకలి దీర్చవయ్యా

అ॥ప॥ ధరలోనీవంటి దైవము లేదని
పరమానందముతో భజించితిని

చ॥ కమలాసనాది సన్నుతపాత్ర
కమనీయ శుభశ్యామళగాత్ర
కమలాకళత్ర కంజదళనేత్ర
అమరాదిపోష ఆదివేంకటేశ
కరుణించుటకిదే సమయమయ్యా

త్యాగరాజస్వామివారి శిష్యపరంపరలో సుప్రసిద్ధులైన గాయకులు, వాగ్గేయకారులు రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ 'శ్రీనివాస' ముద్రతో వీరు కృతులు, వర్ణాలు రచించారు.

మోహనరాగవర్ణం — ఆదితాళం

ప॥ నిన్నుకోరియున్నానురా నిఖిలలోకనాయక॥

అ॥ప॥ నన్ను పాలింప సమయమిదే నామీద కృపజూడరా॥

చ॥ సన్నుతాంగ శ్రీనివాసా॥

'సరగునపాలింప సమయమురా నీకు
సాటి ఎవ్వరున్నారురా సరసిజనేత్రా!' అంటారు శ్రీనివాసయ్యంగార్ కేదారగౌళ రాగంలో 'సరగునపాలింప' అనే కృతిలో (ఆదితాళం).

'వేంకటేశ్వర పంచరత్నాలు' రచించిన వీణకుప్పయ్యర్ త్యాగరాజ శిష్యపరంపరకు చెందిన గొప్ప వాగ్గేయకారుడు, గాయకుడు. ఈ వేంకటేశ్వర పంచరత్నాలుగా ప్రసిద్ధి పొందిన ఐదు కృతులూ వేంకటేశ్వరస్వామి వారిపై రచింపబడ్డాయి.

మమ్ముబ్రోచు — సింహేంద్రమధ్యమము — ఆదితాళము
నన్నుబ్రోవ — ముఖారి — ఆదితాళము
సరోజాక్ష — సావేరి — ఆదితాళము
నీవేదిక్కని — దర్బారు — ఆదితాళము
బాగుమీర — శంకరాభరణం — రూపకతాళము

మైసూర్ వాసుదేవాచార్ ఎంతో హృద్యంగా, ఆర్తిగా సాహిత్య, సంగీతాలను కూర్చి సంగీత రచనలను చేసిన ఉత్తమ వాగ్గేయకారుడు. అపురూప రాగమైన పుష్పలతలో, ,రూపకతాళంలోని వీరికృతి —

ప॥ దేవకీతనయ! వాసుదేవ! సదయ మాంపాహి! ।
అ॥ప॥ దేవ! జగన్నాయక! శ్రీవర! నతశుభదాయక! ।
చ॥ ఉరగశయన! గరుడగమన! సరసిదళలోచన!
పరమపురుష! పతితపావన!
సురమునిగణ! తోషణ! శౌరె! హరె! మురారె! దురితారె! కంసారె!

ఆధునికయుగంలో వేంకటేశ్వరస్వామివారిపై కృతులు రచించినవారిలో తమిళదేశంలో త్యాగరాజు శైలిలో కృతులు చేసిన పాపనాశం శివన్ ముఖ్యులు. దీనజనావన దురీణుడిగా స్వామిని వీరు చిత్రించిన ఈ కృతి.

ఖరహరప్రియరాగం — త్రిశ్రఏకతాళం (విలంబం)

ప॥ శ్రీనివాస తవ చరణం చింతయామి సంతతం॥
అ॥ప॥ దీనజనావనదురీణ శ్రీవేంకటగిరి రమణా॥
చ॥ కమలజామనోహర శ్రీ—
కర! కరుణా జలధరనగ శ్రీ
శమన దనోభాస్కరా! సురేశ! రామ
దాసనుత ।

ఇదేబాటలో ఆధునిక యుగంలో స్వామివారిపై కృతులు చేసి ధన్యులైన తిరుపతి నారాయణస్వామి, కోటీశ్వరయ్యర్, ముత్తయ్య భాగవతార్ల వంటి వాగ్గేయకారులు ఎందరో మన భారతదేశంలో జన్మించడం మనజాతికే గర్వకారణం.

తిరుపతి వాస్తవ్యుడైన తిరుపతి నారాయణస్వామి వేంకటేశ్వరస్వామిపై కొన్ని సుందరమైన కృతులను, జావళీలను రచించారు. ఈయన వాగ్గేయకారముద్ర ' తిరుపతి'.

చక్రవాకరాగము – రూపకతాళము

ప॥ వినరాదా నా మనవి – వినతాసుతవాహన।
అ॥ప॥ కన్నతండ్రి నీవనుచు కాచినే వేడితే ॥
చ॥ దారిగానని వాని దూరనాడుటలేద
తిరుపతి పురవాస వేంకటేశ ఈశ ।

నిర్గుణుడవో గుణుడవో చెప్పమంటున్న ఈ కీర్తన –

మలయమారుతరాగం – రూపకతాళము

ప॥ నిర్గుణుడో గుణుడో నీవు నిజముగ దెల్పవయ్య ।
అ॥ప॥ దేవా సద్గుణుడన – తెల్లముగనశ్వరామ ।
చ॥ నీవు నిర్గుణుడవైన – నిఖిలమెట్లుగల్గెరామ భోగీంద్రశయన
తిరుపతి పురవాస దేవ వేంకటేశ ఈశ ॥

స్వామివారిపై ఒక జావళీ –

బేహాగ్ రాగం – రూపకతాళము

ప॥ వగలాడి బోధనలకు వలచితివో సామి।
అ॥ప॥ పగటి మోసగత్తెయని పలుమారు వినివినియా ।వగలాడి।
చ॥ సరసునికా చోనపొందు విరసమౌనెగాని
తిరుపతి పుర వేంకటేశ తెలియక నేడు ।వగలాడి॥

నేడు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంవారు శ్రీ వేంకటేశ్వర స్వామివారి సేవలో –

అన్నమాచార్య ప్రాజెక్టు, దాస ప్రాజెక్టు, ఆళ్వార్ ప్రాజెక్టులద్వారా, ధర్మప్రచార పరిషత్తుద్వారా సంగీత నృత్య కళాశాలల ద్వారా సంగీత మార్గంలో జనబాహుళ్యం స్వామివారిని కొలిచే సదవకాశాన్ని కల్పిస్తూ కృషి సల్పుతున్నారు. శ్రీఅన్నమాచార్య జయంతి, వర్ధంతి ఉత్సవాలు, ఆళ్వారుల, దాసకూటమి ఉత్సవాలు, శ్రీవారి, శ్రీ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, శ్రీ పద్మావతీ పరిణయం మొదలైన అనేక ఉత్సవాలలో, పండుగలలో, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆలయాలన్నింటిలో, దేశ విదేశాల్లో కూడ సంగీత కాలక్షేపాలకు అవకాశాలు కల్పిస్తూ నిరంతరం మనకు సునాదాన్ని, నాదమయమైన భక్తితత్వాన్ని విన్పిస్తున్నారు.

'నాహం వసామి వైకున్తే, న యోగి హృదయే, రవౌ!
మద్భక్తా యత్ర గాయన్తి తత్ర తిష్ఠామి! నారదా!'

అని నారద పరివ్రాజకోపనిషత్తులో శ్రీమన్నారాయణుడే స్వయంగా ప్రవచించినట్టు, ఆ సంగీతప్రియ వేంకటేశ్వరస్వామి మనందరినీ సంరక్షించుగాక! ఆ శ్రీమన్నారాయణుని కృప మనందరిమీద వర్షించుగాక!

'శ్రియః కాంతాయ కళ్యాణ నిధయే నిధయేర్థినామ్
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్!'

సర్వేజనాః సుఖినో భవంతు!
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.************

# వైశ్వానరుడు

మనిషికి కావలసిన కూడు, గూడు, గుడ్డ
మరి ఎక్కడా, దొరకనంత చౌకగా
ముచ్చటగా, శుచిగా, దొరికేది అక్కడనేనని
మరి మరి పరుగులుతీసి వచ్చేచోటు అమెరికా!

మంచుకన్య అందంగా విరజిమ్మే మంచుపూలన్నీ
ముత్యాలముగ్గులు వాకిలి అంతా వేశాయి–
మరునాడైనా, మంచు తగ్గిందేమోనని,
ఆశగా కిటికీలోనుంచి చూస్తే,
మైదాపిండి బళ్ళు బళ్ళుగా దిమ్మరించినట్లు,
ముంగిలి, రోడ్లు, చెట్లు, అంతా కప్పివేసింది.

మానవుడు మహోన్నతమైన బుతుశక్తిని
మలుచుకుంటున్నాడు
విజ్ఞానంతో తనకనుగుణంగా
ముందుకు అడుగువేస్తున్నాడు.
మార్గానికి అడ్డుగావున్న మంచును
'స్నో ప్లవ్' తో తీసివేయగానే
మనుషులంతా తమతమ పనుల్లోకి కార్లల్లో వెళుతున్నారు.

మూడు అడుగుల ఎత్తుగా, తెల్లగా,
వాకిట్లో పోగుబడిన మంచునిచూచి
ముద్దుగా, పాపిడితీసి, జుట్టు ఇటుఅటు దువ్వినట్లు
మెల్లగా నేనామంచుని, అటుఇటు జరిపి నడిచేదారి చేస్తుంటే
ముచ్చటైన ముద్దులొలికే చిన్నపిట్ట
ముడివేసి, బిగించికట్టి బయటవేసిన గార్బేజీ బాగ్ మీదవాలి
ముక్కుతో దాన్ని ఆశతో పొడుస్తూ పొడుస్తూ ఉండటం,
ఒక ముసలిఒగ్గు చలిని కప్పే సూటుబూటుతో
నెమ్మదినెమ్మదిగా వచ్చి
మధుర పానీయాలు త్రాగి, అవతల విసిరివేసిన సీసాలను
మహదానందంగా, 'రీసైకిల్' సంచులనుంచి,
ఏరిఏరి తనసంచిలో వేయడంచూచి
మనిషైనా, పక్షిఅయినా,
ఎక్కడపుట్టినా, ఏమితినినా, ఎవరైనా
మనలో అంతర్గతంగా ఉన్న
వైశ్వానరుని తృప్తి పరచటానికే కదా! అని అనిపించింది.

–పి. రాజ్యలక్ష్మి రంగారావు
**Jamaica Estates, NY**

# మెఱపులు – పోటీ, స్పర్ధ

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

క్రిందటి దీపావళి వేడుకలు తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) వారు జరిపిన సందర్భంలో కూచిపూడి నృత్యం పోటీలు ఒక ప్రధాన కార్యక్రమ అంశంగా ఏర్పఱచారు. చాలామంది దూర ప్రదేశాల నుండి కూడా వచ్చి సాధారణంగా మనం దర్శించే నాట్య ప్రమాణానికి చాలా ఎక్కువ రీతిని తమ నాట్య కౌశల్యం ప్రదర్శించారు.

అది అయిన పిమ్మట ఒక విజ్ఞుడు తన అభిప్రాయం సభా ముఖంగా తెలియ చేశారు. "పోటీ అని పెట్టకండి, కేవలం వేడుకగా జరపండి, పోటీ అనగానే స్పర్ధ రేకెత్తుతుంది"అని. దానికి ప్రతి వచనం ఆనాడే నేను తటాలున వేదికనుండి మనవి చేశాను. మొదటి బహుమానంగా బంగారు పతకం ఇచ్చే వేమూరి చంద్రావతి ట్రస్టుకు అధ్యక్షుడవటం చేతకాని, మిగత బహుమానాలు, మాలాగానే ప్రతి యేడు ఈయనున్న శ్రీకొండ, సత్య, చలికొండ, జొన్నాడలు నా మిత్రులవడం వల్ల కాని, నేనా రీతిని పల్క లేదు. నా మనస్సులోని భావాలను వివరంగా తెలియజేస్తాను. పాఠకులు నాటి కార్యక్రమం మాట మఱచి యిది సాధారణ వ్యాసంగా పరిగణించండి.

పోటీ అన్నది ప్రపంచంలో అన్ని రంగాలలోను, అన్ని వయస్సులవారికి, అన్ని సమయాల లోను ఏర్పాటు చేయబడుతూనే ఉన్నది. జగత్ విఖ్యాతిని గాంచిన ఒలింపిక్సు వ్యాయామాలు ఒక ప్రధాన ఉదాహరణ. వాటిలో పాల్గొనేందుకు అన్ని దేశాల వారు తహతహలాడుతూ ఉంటారు. ఆ సదవకాశం కారణంగా తమ వ్యాయామంలో అత్యున్నత స్థాయిని పొందటానికి ప్రయత్నిస్తారు. అయితే, బంగారు పతకం ఒక్కరికే వస్తుంది, రజత పతకం ఒక్కరికి, లోహ పతకం ఇంకొక్కరికి దక్కుతాయి. పోటీ చేసిన వారందఱిలో ముగ్గురు మాత్రం ఇలాంటి ఉత్తమత్వ ప్రశస్తికి నోచుకుంటారు. మఱి పోటీ చేసిన వందలాది యువకులలో, యువతులలో అంతస్పర్థలు ఈ కారణంగా రేగుతున్నవా?

ఈ ప్రశ్నకు సమాధానం ఒలింపిక్సు వ్యవస్థలోనే మనకు దొరుకుతుంది. వాటిలో పాల్గొనడం ప్రధాన ధ్యేయం. బహుమానం కాదు, పాల్గొనటమేనని ఆ పోటీదారులందఱు మనస్సులలో ఉదాత్తభావం నింపుకుంటారు. తోటి ఆటగాండ్రతో కలిసి మెలిసి సాంగత్యం అనుభవించటం, వ్యాయామానానికి అందఱు కలిసి స్థాయి ఔన్నత్యం కూర్చడం వారి ప్రధాన ధ్యేయం.

అయితే ఇంచుమించు సమాను లైన వారిలో "అయ్యో, నాకు చేతిదాకా దక్కినట్లే అగుపడి, బహుమతి చేయి జారిపోయిందే" అన్న భావం ఉండకపోదు. కాని దాని సార్థక్యం మఱల ఉత్తమతరమైన ప్రయత్నంచేయవలెనన్న ఉత్సాహం ప్రేరేపించటంలో ఉంటుంది. గెలిచిన వారి మీద ఈసు పెంచుకొనటం అనర్థ లక్షణం. ఏ ఒకరిద్దరినో అది పీడించవచ్చు గాని, సర్వ సామాన్యంగా ఆరోగ్య కరమైన పోటీ యన్న భావమే మనస్సులో వృద్ధి చెందుతుంది.

పోటీలో రెండు ముఖ్య అంశాలు ఉన్నాయి. ఒకటి – క్రమ క్రమంగా ఉన్నత స్థాయిని సంపాదించగల ఉత్సాహం వృద్ధి అవుతుంది. తన ప్రమాణం తానే యింకా ఉన్నతం చేయవలెనన్న ఉత్సాహం ఒక ప్రత్యేక విశేషం. రెండు– పోటీలో పాల్గొన్న కొలది ఈర్ష్య, తన రంగంలోని యితరులయెడ చెడుతలపులు, క్రమంగా నశించిపోతాయి. తపోభంగం కలిగించే మాయలకు లోను కాకుండా నిష్ఠ సాగించే మనః ప్రకృతికి దీనికి పోలిక ఉన్నది.

నా మిత్రుడొకడు – మొవ్వ వెంకట రామశర్మ, ఇటీవలనే తిరుపతి విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా విరమించిన వ్యక్తి. నాకు హైస్కూలు నుండి ( కాలేజీలోను) సహాధ్యాయి. స్కూలులో ప్రతి వక్తృత్వ పోటీలోను, వ్యాసరచనలోను, ఇరువురం మిగత విద్యార్థులతో పాటు పోటీ చేసేవారము. ఒకసారి అతడు, మరోకసారి నేను ప్రథమ బహుమానం పొందేవారము. అయితే మాకు ఒకరిమీద ఒకరికి ఏ విధమైన స్పర్థాభావం, అసూయ, ఎన్నడు తొలకరించలేదు. ఈ విషయం నా మనస్సులో ఇటీవల వరకు లేనే లేదు. నేను, రామశర్మ ఏ వేదిక మీద ఇరువురం తటస్థపడినా, మా చిన్ననాటి గుఱించి బహిరంగంగా అతడు ఉపన్యసించేవాడు. సద్భావంతో, ఆరోగ్యవంతంగా పోటీ చేయటం ఎంత ఉత్తమ అనుభవమో అతడు ఈ విధంగా నిరూపిస్తూ ఉండేవాడు. నా "75 ఏట సువనీరు""లో కూడా ఈ విషయం పేర్కొన్నారు.

పోటీ అన్నది మానవునితోనే పుట్టింది. ఆర్థిక శాస్త్ర సూత్రాల దృష్ట్యా చెప్పవలెనంటే, ఒ అరుదు వస్తువునైనా మానవుడు పోటీ చేయక తప్పదు. గాలికి అక్కఱ లేదు కాని విమానంలో ఒత్తిడి తగ్గినపడు ప్రాణవాయువు కోసం అందఱు తహతహ పడతారే, అందఱకు తగినంతగా ఏర్పాటు ఉంటే సరే, లేదా అక్కడ కూడ పోటీ తప్పదు. విద్యలో, వ్యాయామంలో, కళలలో అరుదుతనం ఏమంటే ఉన్నత స్థాయి ప్రాప్తి. దీనికోసం పోటీ తప్పదు.

ఈ మధ్య మనం సగర్వంగా విన్న ఒక వార్తను తెలుపుతాను. అనితా దేవినేని అన్న అమ్మాయి స్పెల్లింగ్ పోటీలో రెండవ స్థానం రెండవఏడు కూడా సంపాదించింది అని.

పోటీ అన్న ప్రశంసార్హమైన పరిణామానికి, అత్యా శ రేకెత్తించే "ఎలుక పరుగు"కు (rat race) వ్యత్యాసం ఉన్నది. ఈ రెండవది "అతి"యే కాకుండా అనుచితము, అసమంజసము అయిన ప్రయత్న పథకాలను సూచిస్తుంది. అది చా లామంది ఈ రోజులలో తప్పనిసరి అని దురూహ చె ందుతున్నారు. నేను మఱొక వ్యాసంలో సంతుష్టిని గుఱించి వ్రాశాను. ఈ ఎలుక పరుగులు అసంతుష్టికి ఉదా హరణలు.

పోటీకి గల సహజ స్థానం గుఱించి వ్రాసే సందర్భంలో ఒక ముఖ్యమైన గమనిక సూచించవలసి ఉన్నది. అదేపనిగా పోటీ మీదనే ధ్యాస పెట్టుకొని మిగత మానసిక మృదుత్వాలు కోల్పోవటం మంచిది కాదు. ఏదైనా మితంగానే ఆచరణలో పెట్టవలెనుగదా. "అతి సర్వత్ర వర్జయేత్"అని పెద్దలు ఏ నాడో అన్నారు. తీయని తేనెకు కూడ మితి ఉన్నది, ప్రేమలో కాని, శారీరక ఆరోగ్యంలో కాని, కవిత్వంలో కొంచెం ఎక్కువగా ప్రత్యక్షమైనా.

చివరనొక మాట. ప్రతి మానవుడు అనివార్యమైన పోటీలో ఇరుక్కుపోతాడు కాల పురుషుడితో. ఈ పోటీలో మాత్రం తుది ఫలితం నిశ్చితమే. కాలపురుషుడే గెలుస్తాడు, ఏ మార్కండేయుడి వంటి ఒక్క వ్యక్తియో తప్ప. సత్యవంతుడు కూడ, సావిత్రి పుణ్యమా అని ఒకసారి గెలిచాడు, చివరకు ఏమయిందో ఆ కథను అంతవఱకే చదవటం అలవాటయిన మనం గమనించము.

ఇలా అని యీ పోటీకి కేవలం తల ఒగ్గి మానవ ప్రయత్నం మిగత పోటీలలో వలెనే చేయటం వృధా అంటారా? నేను అనను. మన వైద్యశేఖరుల నడగండి. ప్రతి నిత్యం వారు పరిశోధనలు చేస్తూనే ఉన్నారు, వ్యక్తులకు ఆవహించే అనారోగ్యాలకు, వింతవింతలు, దారుణములు అయిన అస్వస్థతలకు, కొంత వఱకైనా ఎదురు కలిపిస్తున్నారు. కాల పురుషుడితో పోటీలో ఎంతో ఆనందం అనుభవిస్తున్నారు. అయితే భౌతికంగా ఇది అవధితో కూడిన పోటీ.

ఒక్క ఆధ్యాత్మికంగానే ఈ అవధిని అనంతంగా పొడిగించ గలం. మానవుడు గుణాలను నిగ్రహించుకొంటే దేహం కన్న ఆత్మకు ప్రాధాన్యం చేకూరుతుంది. ఆత్మకు కాల పురుషుడితో పోటీ లేదు. ఎందుకంటే ఆత్మకూడ అనంతంగా విశ్వంలో ఏమూలనో ఎల్లపుడు ప్రకాశించే దివ్య జ్యోతి కాబట్టి.

# A Response to the Youth Concerns Published in December 1995

My first instinct in responding to these questions, as an engineering and statistical analyst, was to answer each of the questions sequentially, as I would at work when responding to a reviewer of a document I prepared. It soon became obvious though, that such a mechanistic method is not appropriate. Then it occurred to the science fiction fan in me that looking at the group of questions as a whole, if I were an alien from a faraway galaxy, being Telugu must be either a deadly disease or a great disability that one is born with. But having been a Telugu person for all of my 56 years (first 23 in Andhra, the next 7+ in Bombay, and the most recent 25 in the US), I am quite certain the alien from Andromeda was being misled. So I think I should first answer the question "Who or what is a Telugu ?" and then use the scientific method to go from the general to the particular. If y'all will buckle your seat belts, here we go.

Being a Telugu means, apart from the mundane detail of originating from Andhra (synonym for Telugu) Pradesh in southern India, being heir to a great language, literature, cultural traditions including the Kuchipudi dance form, the musical compositions of Thyagaraja, Annamacharya and Bhakta Ramadas and a history of over two thousand years during which great Andhra monarchs ruled large parts of Southern and western India. Being a Telugu also means being from the granary of southern India, since Andhra farmers, using modern methods of farm management, are growing much of the rice which is the staple food in all of southern India. Beyond these and other historical and cultural facts, being Telugu means being an Indian, with tendencies toward social conservatism, religious tolerance, a work ethic similar to that of the best in America, and, I think, a special sort of individualism.

Being Telugu parents in America also means : wanting to maintain the family's upward mobility, which to most of us depends on a good education for our children (most of the Telugu parents I know will mortgage their souls to put their kids through the best or best name University that will accept them and the kids want to go to); wanting to give their children the best that the family can afford (believe me, even though most of us are the best or near best at what we do, our corporate careers or businesses are not exactly relaxing); maintaining not only strong family ties but large extended families and networks of friends; always being there for family and friends; and trying to live by the highest moral principles while being understanding of those with a weaker moral compass.

If much of the sounds like good families anywhere, of any background, that is precisely the point. I think the questions assume, without proper basis, that there are distinct stereotypes and that all or most people of one group are alike and significantly different from members of all other groups. While there are some differences in central tendencies, under the skin all God's children really are brothers and sisters.

Lest I be accused of looking at my kind through rose-colored glasses, I also believe Indians in general and Telugu people in particular, have a problem with their self-image. This usually occurs in the form of default thinking, e.g., if someone is described in highly complimentary terms without ethnic identification, any Indian will be 90% certain that the person is not Indian; a telugu person will be 100% sure you are not talking about an Andhra. When I was in college in Visakhapatnam, I heard the Captain of the cricket team say to the Vice-Captain that so-and-so has to be put on the team because he speaks in English all the time. On balance, I have always felt pride in identifying myself as an Andhra and expect to continue doing so for whatever years I shall live.

I hope that, by now, you see my point - the fact that you are Telugu by birth is just that, a fact. It does not mean that by the mere fact of being the children of Telugu-speaking parents living in the US, you are better or worse than the children of parents whose mother tongue happens to be Tamil, Gujarathi, Finnish, Mandarin, or Swahili. Just as you did not ask for the specific parents you have, the parents, including me and my wife, do not remember specifying what kind of children we wanted (we think we did fine, just as your parents probably feel). I believe that every one should be judged by the content of their character, not random externalities such as color of skin, national origin or any other characteristic fixed at the instant of conception, to paraphrase (rather wildly) Dr. Martin Luther King Jr.

However, to take pride in one's own cultural or literary heritage does not require the denigration of any other culture or language. When our son (born here in the US; our other child, a daughter, was about 2 when we emigrated) was 5 or so, he asked me if we were black. Since he has lighter skin than the rest of us in the family, I asked him why he asked, and he told me that a kid in school told him he was. I said "No; but if we were, I am sure we will be as proud of our heritage as we are now." As you can probably see by now, I cannot understand the tone of many of the questions because what comes through is that the realization that one's parents are Telugu causes pain and suffering among innocent children. Lighten up, Telugu-Americans (as God is my witness I hate to hyphenate Americans, of whatever origin) of the 2nd generation!! Life is good, even for you (actually, especially for you, but that is another article entirely).

Some background on the caste system (which I believe is one

of the main reasons India is only now dragging itself into the 20th century as a large part of the world is ready for the 21st), past, present, and I hope, no future: Like many other well-intentioned schemes (a la Social Security much more recently), the original idea was not bad at all - much like the trade guilds of medieval Europe or their successors, today's labor unions, one belonged to a caste based on what one did or what one was good at (according to Lord Krishna, who, in the Bhagavadgita, took credit for the idea). It took a few centuries, but by about the 3rd century B.C., the time of the Buddha, one's caste was determined, not by one's aptitudes or activities, but solely by birth, leading to the rigid layering of Indian society, ever-increasing divisions into sub-castes, animosity between members of different castes and sub-castes, and so on. Unfortunately, after some time, each caste came to differ from the others in not only occupation, which was the original discriminator, but in some details of dress, food and other habits, mannerisms, accents, etc. The universal availability of education, hopefully even in India soon, should reverse the corruption of peoples' minds in the name of caste. However, the fact that Indians (yes, the invidious workings of the caste system are not exclusive to, or even especially characteristic of Telugu people, contrary to the apparent thrust of questions on the subject), educated and competent enough to make good lives for themselves and their families in a sometimes hostile environment, keep this sort of baggage, is VERY disappointing. Reminds of an amusing incident not long after our arrival in the US - A couple younger than us moved into a Pennsylvania town where we were living; the young woman happened to be from my old hometown, and both I and my wife liked the other couple. So, we were puzzled about their apparent reluctance to let us become good friends until one day the young woman said to my wife "you know, we do not belong to your caste", and my wife said "so ?", much as I would have said. Once we knew why they were hesitant to be our friends, we got over it, and soon became more like family than friends. I know for a fact that when my children meet other Telugus or Indians, one thing they will not wonder or ask about is the other person's caste. By the way, while they do not resemble the caste system of India in scope or rigidity, most societies in the history of the world, including the one we live in now, do have "caste systems", schemes of hierarchy and categorization based on birth (England until recently), wealth, etc. All I and my family can say is, a plague on all such schemes to divide people!

Now, as promised, specific answers (It should be understood that these are MY answers - another thing that bothers me about the questions is the underlying assumption that there is this monolith called Telugus, who are all supposed to feel the same way about caste, who their children should marry, are overweight, constantly watch movies that bore them to death etc., but in the very last sentence, quite absurdly, are called genetically abnormal because they cannot agree on anything! Which is it ?).

**1. Can one tell me and explain why I should marry a Telugu from xxx caste? Can anyone explain to me why you (parents) want us to marry a Telugu from your caste ?**

My answer (and, I believe, that of most parents) to the questions on whom one should marry, can be summarized in one sentence - it is a decision only you and another person, er, of the opposite sex, can make based on a shared belief that the two of you can make a good life together, and commit to each other to make it so. Life and marriage ARE more complicated than that - parents certainly can play a role if their child wishes information on legitimate differences in family background and values. I do not believe that Telugu parents are significantly (in a statistical sense) different from other Indian or, for that matter, any parents. Even in societies in which marriages are not, and have not been, arranged (in the last couple of centuries or so anyway), parents do have certain hopes and expectations of their children's spouses (and their families). A long and happy married life is not easy to achieve under the best of circumstances; the fewer known factors that could reduce the probability of the success of the marriage, the better. This is an explanation, not a validation, of why parents wish their children would seek life mates from a particular societal stratum (caste, class or whatever they call it), family background, profession etc. Parents (no sense asking you not to knock them until you walk in their moccasins, because it would not have worked with me when I was your age either) want what is best for their kids - if you are sure they are wrong in choosing your biases for you, nobody but you can do the equivalent of saying "I do" at your wedding, right ?.

**2. Can you explain to us who are Telugus ?**

Labels, such as Telugu, French, Australian, Catholic, Doctor, or New Yorker, have a certain utility as broad indicators, especially until you know something specific about an individual. Unfortunately, as in this question, a label can become a filter through which all perceptions of an individual will be passed, even after specific knowledge of the person's characteristics is available.

**How are they different from Gujarathis or Tamil speaking Indians ?**

The same way as the French are different from the British, or Germans from the Dutch, East Tennesseans from West Tennesseans or the Chinese from Japanese. Most of the larger states in India are culturally, linguistically, and economically as distinct as European countries are. Hindu, or more correctly Vedic religion and contiguity in a peninsula have made it possible for Indians from north and south, east and west to feel like they are all compatriots, sometimes even when they were under different rulers. You do not have to take my word for it - look at a map of western Europe and ask yourself why it is so fragmented. Better still, wonder and rejoice at the fact that

India, in recent centuries, was not so fragmented. Also, to recognize that you have different characteristics as an individual, society, or country does not imply that one is better than the other or that they should want to be identical. The world would be a very dull place if all people, societies and countries were identical.

Actually, one important difference shred perhaps by Tamil, Gujarati, and Hindi-speaking parents from Telugu parents is that their children are much more likely to be conversant in the family's mother tongue. The state in India and language of parents are not important to us as they are for you. Are there any differences apart from the language and good habits of the parents ?

Is someone asking you to consider your family's state in India or their language important ? Do you seriously believe I or any other parents worry about their children not liking their original home state or that they might, horror of horrors, like Gujarat or Tamil Nadu ? Sure there are other differences in central tendencies, such as that a greater proportion of Gujarati people are likely to be in business than of, say Maharashtrians, or that Tamils are more likely to work for Government than Malayalees, etc. But all that is irrelevant; whether you like someone or not should depend only on how the two of you interact - nothing else.

**How and why the caste and language are important to you ?Can you explain how they affect our lives in this country**

I think it is very unfair to club language, which is a very useful means of communication, with caste, which has the exact opposite purpose, to prevent interaction between people. That said, I don't understand why the language one speaks is not important. Did you ever try to visit a country where every one spoke a language of which you did not understand a single word ? Can you honestly tell me that if you had, say two classmates, one proficient in a language that you also know well, and the other knows very little of it, that you are not more likely to be friendly with the first than the second, other things being equal ? Like I said before, lighten up and get off your judgmental high horses!

**How is it going to make a difference to you if we marry American or another second generation from different caste and language ?**

Let me quickly summarize what I said earlier - except in very rare cases, the only reason any parent has explicit or unspoken preferences regarding a good spouse for their child is concern for that child's happiness. Blame them if you want for trying to stop you from making a mistake - and go ahead as you intended if they cannot convince you. Just don't make a federal case out of it. By the way, did you ever look at the "Personal" ads in your hometown (in the US) newspaper ? Personal relationships are not governed by Equal Opportunity laws (yet), thank God!

**3. What is our culture ? If we are different from Tamils what is the difference ? How are we different from other Indians (except language and food habits of parents)??**

From the tone of this and several other questions, if I tell you the truth, that culture in general and any specific culture are too complex to be explained in a hundred words or less, the answer, by your definition is vague and evasive. But sorry, if you want to find what Telugu culture is and how it differs from another of the Indian Subcontinent's many great cultures, there is experience, and there are books. If a culture, any culture, can be explained, it would not be much of a culture. Want to try to explain American culture, and how it differs from Mexican or Canadian culture to a Martian ?

**Will the caste and language of the parents affect the behavior and personality of a second generation Indian boy or girl ?**

I don't know - you are the second generation. What do you think ? What is the standard of comparison to judge whether there is an effect ? The way the question is phrased, it sounds like - if I talk to you, will I catch a disease ?

**We are not going to eat pachchadi or avakai everyday like you.**

Oh God! What should I do ? My son and daughter refuse to eat pachhadi, and gulp! even avakai. Seriously, is this supposed to be an insoluble problem for Telugu parents ?

**We communicate in English. If so, are your habits and language important to us /Can you please explain ?**

Good idea to communicate in English or rather American when you live in the US. Like your parents and the other first generation Telugus (sounds horrid) got a couple of degrees in science, engineering or medicine and have been working in India, Europe, or the US while communicating entirely in Telugu. The question sounds like the American tourist who looked at the Taj Mahal, and asked her husband if it is true that it was built before the days of US aid ! I and some of my friends probably read more great works of English literature by the age of 25 than you would in your lifetime, given today's deconstructionist and PC attitudes of American schools and colleges. All I can say about language is, I am very sad sometimes that I cannot enjoy Russian, Chinese or Finnish literature, but at least none of them was the mother tongue of my parents. I cannot say, in the same sense that you will miss a great body of literature, because like me and Finnish, you cannot miss something you have never known. If you are very determined to not like the language or habits (presumably no

bad ones), I am sure they will learn to live with that burden.

**4. What is caste?How and why caste of parents is important consideration in our marriages ? Do caste and language make a difference in raising a second generation boy or girl ? if not, what difference it makes to marry between different castes and different language-speakers**

In addition to the background material above, remember this - marriages between Eskimos and Africans might work very well; some marriages between people of identical backgrounds have failed. The idea, other things being equal (they never are), is to try and maximize the probability of success and happiness. I have seen love, after conquering all, get tired from the struggle and die.

**5. Why all the matrimonial advertisements specify caste ? Why is it important to us, the second generation ? When we are all different from European Americans, African Americans, Oriental Americans, why is it that all matrimonial advertisements specify, Doctors preferred, fair, etc.**

No clue except that if a boy is determined for some reason that he will not marry unless his bride is fair or does not want to work and instead wants to marry a doctor and manage her money, why is it anyone else's business ?

**6. Our observations of telugus in general are: For their height, both sexes are overweight, eat gongura pickle, reddish fiery avakai and drink spicy brown liquid called Charu, once every three months attend Telugu Association meetings, sit in groups and gossip when the program is going on. These meetings give an opportunity for the ladies to bring out costly sarees from the closets and put on expensive jewelry. Most Telugus say that the telugu movies are boring but continue to watch them. All Telugus have solutions for problems of India and population control, but never seem to interpret or implement their ideas! They are genetically abnormal as they cannot get together.**

**Are we correct in our analysis ?**

If, after reading the above, you still want an a response to the assertions you consider "analysis", I have failed to communicate. I resisted the impulse to tell you what I really think of your "analysis". However, I do want to discuss two of your statements. About movies - if you look closely, 95 % of the movies made in any language are trash. It is just that in one's own language, one is likely to see more than the 5 % that are good. I and my family and many of our friends appreciate the Telugu movies that tell the stories of Ramayana, Mahabharata, and Bhagavatam, with all-star casts, the best directors, writers etc. After watching movies such as "Seetha Kalyanam", "Narthanasaala", Sri Krishna Pandaviyam" etc., and the more recent TV series on the Ramayana and Mahabharata, I am eternally grateful that those and many more mythological and other great movies were made in Telugu. Regarding the last assertion, think about this - if we of the first generation are "genetically abnormal" (setting aside what that means, if anything), are you, since you insist that you are very different, mutants ? If so, when and how did the mutations occur ? Do you have any of your parents' unaltered (abnormal) genes ?

As I see it, you have two choices : You can accept who you are, find out (by conversing with parents, friends who are not quite as angst-ridden) the good things about us and make the best of what you got dealt to you, and hopefully, do better than your parents did (do not expect it to be easy); or, you can waste time and energy moping about your horrible fate for being born to genetically abnormal parents. I feel it in my genes that it will be the first.

-**S.N. Maruvada**, Richmond, Washington
(Phone: (509) 375-0288. Your dialog is welcome)

---

**మిత్రకో పత్ర**

ప్రహారీల మీద పావురాల్లాగ చప్పుడు చెయ్యకుండా
మోహరించి ఉన్న దుఃఖాల చాటున తెరిపి కోసం
వెతుకుతూ
తప్పుడు వానలలో చిరకాలం తడుస్తూ వచ్చాము
చెప్పుడు మాటలు వింటూ మైమరచి ఉన్నాము
ఐనా ప్రమాదం మన మెడ మీద విడిచే శ్వాస
ఎవరి పక్కలు వాళ్ళు సవరించుకోనిదే
ఆగిపోబోదు
గురూ, ఇది హైదరాబాదు

తణఖాలు పెట్టిన ఇళ్ళ కప్పులకింద గత
వైభవాల్ని చూస్తూ
ఏడాది కొకసారి పదిమందితో కలిసి
బైఠోభనన్లు చేస్తూ
వీధుల్లో అనిమిష ధీరులైన మానవులు
నిద్రలో మిత్రుల్ని చూసి వణికారు
చిరునవ్వు తెర వెనుక చిక్కని చీకటి ఊబి -
తెరలు చించే విద్య తెలుసుకోకుండా
తప్పించుకోలేవు
గురూ, తడబాటు పడతావు

లోకాన్ని గొప్పగా ప్రేమిసున్న నేనూ
లోలోన ఏమంత కులాసాగా లేను
దివాస్వప్నాల వేదికలు దిగి గదికి వచ్చి
దివాలా ముఖాన ఈ ముసుగు తీసేశాను
ఆదర్శ హారాలు జీరాడు పరుపుల కింద
వెయ్యి నిలువుల లోతు ఒంటరితనం ఉంది
మరచి పొమ్మని చెప్పకు
గురూ, మరలి పొమ్మని చెప్పకు.

---కనక ప్రసాద్


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Jaipur
Agra
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bhubaneswar
Puri
Bombay
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# అక్షరము

శ్రీ విశ్వనాథ అచ్యుతదేవరాయలు, *Los Angeles, CA*

అక్షరమును ఎరుగని వారుండరు కదా! అఆ..కఖ... ఇవి అక్షరములు. ప్రతి మానవునకును అన్ని అక్షర ములను పలికెడి శక్తిఉన్నది. అందు వలననే తెలుగు వారు ఇంగ్లీషు, ఫ్రెంచి వంటి పర భాషలు పలుకగలుగుచున్నారు. ప్రపంచ ములో అన్ని దేశముల వారును "హరేరామ, హరేకృష్ణ " భజనలు చేయుచున్నారు. అమెరికనులు వేదపఠనము చేయ గలుగుచున్నారు. కనుక అక్షరోచ్చరణ శక్తిసర్వమానవులకు సమానము.

మనమీ శక్తిని దేనికి ఉపయోగించుచున్నాము? మాటలు కూర్చుటకు. మాటలను ఎందుకు చేయుచు న్నాము? పేర్లు పెట్టుటకు. రెండు, మూడు, నాలుగు అక్షరములను పేర్చి, ఒకమాట చేసి, మనకు తెలిసిన దానికి, అనగా మనము ఎరిగిన దానికి పేరు పెట్టుచు న్నాము. వస్తువులకు (కాయ, పుస్తకము), చేసెడి పనులకు (వ్రాయుట, కోయుట) పేరులు పెట్టుచున్నాము. తిరిగి వాటికి నామవాచకములని (Nouns), క్రియలని (verbs) పేరులు కలిపించుచున్నాము. ఈ రెండు విధము లయిన మాటలకును, మనకు తెలిసిన పద్ధతిలో కలుపు టకు – "చేత, వంటి, కొరకు " మొదలైన మాటలనుగూడ తయారు చేయుచు న్నాము. ఈ మాటల గుంపును ఒక విధమైన వరుసలో పెట్టి, దానికి వాక్యమని పేరు పెట్టినాము. ఈ మాటల గుంపునకు, ఈ వాక్యము నిర్మించు పద్ధతికిని - "భాష" అని పేరు పెట్టినాము.

మనము వేటివేటికి పేరులు పెట్టుచున్నాము? అనగా, వేటికొరకు పేరులు తయారు చేయుచున్నాము? మనము చూచినవాటికి (కొండ, నది). మనము తయారు చేసిన వాటికి (కుర్చీ, బల్ల). మనమ మనస్సులో ఊహ వచ్చిన దానికి (ఉపన్యాసము, వ్యాసము, రాజ్యాం గము). మనము దేనిని చూచినను, కనుగొనినను, చేసినను, ఊహించినను, దానికి పేరు పెట్టి తీరెదము. అది మన జ్ఞానపరిధి లోనికి వచ్చినచో, దాని పేరు కొరకు ఒక మాటను కల్పించి తీరెదము. కనుక ఒక విషయజ్ఞానము ముందు. దాని పేరు లేక మాట తరువాత.

అందువలన మనకు తెలియని విషయములకు మన భాషలో మాటలు లేవు. ఉండవు. అటులనే తక్కిన ప్రపంచభాషలు కూడ. మానవుని ఊహలోనికి రాని విషయమునకు మానవ భాషలో పేరు ఉండదు. దానికి మాటలేదు.

ఈ విధముగ, మనకు తెలిసిన తరువాత, మనము తయారు చేసిన తరువాత, వాటికి పేరులు పెట్టు చుండగా, మన నోటి నుండి వచ్చు అక్షరము మన ప్రమేయము కొరక, తన పేరు తాను చెప్పుకొనుచు బయటకు వచ్చుచున్నది. నా పేరు "అ" అని చెప్పుచు అకారము నోటినుండి బయటకు వచ్చు చున్నది. నేను ఎక్కడనో నీలోని అంతరాంతరములనుండి బయటకు వచ్చుచున్నాను. నీవు చాల ప్రయత్నము చేసిన గాని నే పుట్టు చోటు నీకు తెలియదు. నీకు నా జ్ఞానము లేదు. అందు వలన నాపేరు నేను పెట్టుకొని పుట్టు చున్నాను. నీవు నీ మాటల కొరకు నా పేరు వాడుకొనవచ్చునని చెప్పుచున్నది. అదియే విధముగ, తక్కిన అక్షరములు కూడను. ఇది ఆశ్చర్యకరమయిన విషయము కదా!

ఈ అక్షరములను, వాని పుట్టుపూర్వోత్తరములను తెలియ కుండగనే ప్రతిదినము అన్ని భాషలవారు, అన్ని కాలముల వారు వాడిరి కదా! వాడు చున్నారు కదా! ఇకముందుకూడ వాడెదరు కదా!

వీటి సహాయముతో అన్ని శాస్త్రములను చదువు చుంటిమి కదా! కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంజనీరింగ్, అన్ని సైన్సులు, తర్కము, మీమాంస, వ్యాకరణము, వేదాంతము – ఒకటేమిటి, ప్రపంచమునందున్న విజ్ఞాన మంతటిని పిండి చేసి మ్రింగు చుంటిమి గదా! ఇంత పండితులు, ఇంత శాస్త్రజ్ఞులు, ఇంత సైంటిస్టులు, తత్త్వ వేత్తలు (philosophers) " అక్షరజ్ఞానము" లేనివారు గదా!

ఈ అక్షరజ్ఞానము కలుగుట ఎట్లు? అక్షరమును గురించి సంపూర్ణముగ తెలియజెప్పెడిది ఒక్కటే పుస్తకము. అది "వేదము ". వేదము అనగా తెలియ జెప్పెడిది – అని అర్థము. దేనిని తెలియజెప్పెడిది? అక్షరము, దాని పుట్టినచోటును తెలియజెప్పును. అక్షరము పుట్టినచోటు మనము గదా! కనుక వేదము మనలను గురించి మనకు తెలియజెప్పును.

"నేను", "మనము" అనిన పదార్థములను గురించి మన కేమియు తెలియదు కాన, మానవభాషలలో దాని విషయ ముండదు. దాని విషయము వేదము వలననే తెలియును. వేదమా విషయమును ఏ భాషలో చెప్పెను? అందరు మానవులకు, ఎవరికి వారు తెలుసు కొనవలసిన విషయము కావున, అందరు మానవులును ప్రయత్నించినచో తెలసికొన గలిగిన భాషలో చెప్పెను. అది అక్షర భాష. అనగా మాటలు కాక, అక్షరములు ప్రధానమైన భాష. అక్షరములు ప్రతి మానవుని నోటియందును ఉండును గాన, వాటిని పలుక గలడు కావున, వాటిని గురించి ఆలోచింపగలడు. తన నోటినుండి వెలువడినవి గాన, పలుకుటకు చేసిన ప్రయత్నము తనదియే కావున, వేదమా ప్రయత్నమునే, ఆ అక్షరముయొక్క అర్థము చేసినది కావున, ఆలోచించినచో, వేదము అక్షరమునకు ఇచ్చిన అర్థము ఎవరికి వారికే తెలియును. సృష్టి ఆరంభమునుండి, అంతము వరకు పుట్టెడి ప్రతి మానవుడును వేదాక్షరమునకు అర్థము ప్రయత్నముచేత, అనగా, ఆలోచనతోడ తనకు తాను తెలిసికొన గలుగును. కనుక వేదభాష నిత్యమైన భాష. అది అద్దము వంటిది. అందు ప్రతి మానవుడును, తన స్వరూపమును తాను తెలుసుకొన వచ్చును. ఆ అక్షరములు తెలిపిన మార్గమున పోయి, తాను ఉత్తమ స్థితి పొంద వచ్చును. అక్షరము అనగా నిత్యమైనది. వేద భాష అక్షరము. వేదము అక్షరము. దానిని అర్థము చేసుకొని మానవుడు గూడ అక్షరుడు కావచ్చును. మానవుడు అక్షరుడగు వీలు చూపుట కొరకే వేదము పుట్టినది.

--- • --- • ---

శ్రీ విశ్వనాథ అచ్యుతదేవరాయలుగారు తమ ప్రస్తుత వానప్రస్థాశ్రమంలో, వేదాలను అధ్యయనం చేస్తూ, వాటిని మనబోంట్లక్కూడా అర్థమయ్యే మార్గంలో వ్యాసాలు రాస్తున్నారు. అసలు వారనేదేమిటంటే, ఎవరికి వారు ఈ వేదాధ్యయనం చేసి, వీటిలోని మహత్తరమైన, సార్వకాలిక మైన సత్యాలను అర్థం చేసుకోవాలని. అక్కడిదాకా ఒక కొంతమటుకూ అంగీకరించవచ్చు. కాదు, ఇది అందరికీ సాధ్యమంటారు! ఆయనతో మాట్లాడుతున్న ప్పుడు అవునేమో ననిపిస్తుంది. అయినా, కాకపోయినా, ఆయన వ్యాసాలు మటుకు మనం చదవగలం. వేదారవిందము అన్న వ్యాసావళిలో ఇదొక వ్యాసము. - రమేష

# ఆవాహన.... సీరియల్.

...ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

## 5

"ఇక్కడ జ్యోతిష్యము చెప్పబడును. బాణామతి, గాలి, బాలగ్రహ దోషములు బాగుచేయబడును - మంత్రవాది సారయ్య".

సోమరాజు పవర్ క్రషర్ దాటాక, వరంగల్ వైపుపోయే హంటర్ రోడ్‌లో, ఒక పెంకుటింటి ముందు ఈ బోర్డు కనబడింది రామచంద్రకు. ఎవరినో అడిగితే చెప్పిన గుర్తుల ప్రకారం అక్కడి దాకా వచ్చి అదే సారయ్య ఇల్లని పోల్చుకున్నాడు. లోపలికి వెళ్ళాడు.

అక్కడ కొందరు లంబాడీవాళ్ళు కూర్చొని వున్నారు.

"సారయ్య వున్నాడా?" వాళ్ళను అడిగాడు.

"ఉన్నాడు లోపల" ఒక లంబాడీ జవాబు చెప్పాడు.

"ఏం చేస్తున్నాడు?"

"గాలి చేష్టను బాగు చేస్తున్నాడు దొరా!" ఒక లంబాడీ చెప్పాడు. ఇంకో లంబాడీ చెప్పడం మొదలు పెట్టాడు - "వడ్డేపల్లిలో పునాదులు తవ్వుతున్నాం. అప్పుడు భూమిలోంచి వెళ్ళొచ్చింది దొరా, గాలి దయ్యం. మా ఆడదాన్ని పట్టింది. సారయ్య దగ్గరికి తెచ్చినాం. దయ్యాన్ని భద్రాకాళి చెరువులో కలుపుతానన్నాడు. లోపల దయ్యాన్ని సీసాలో బిగిస్తున్నాడు".

రాం నమ్మలేకపోయాడు.

"ఏమిచ్చారు సారయ్యకు?"

"ఓ కోడీ, ఓ సారా సీసా, మా ఆడదాన్ని ఓ రాత్రి ఇక్కడ ఉంచినాం దొరా! రాత్రిళ్ళు ఒంటరిగా వుంచి నయం చేస్తాడట!"

ఈ మాటలు వినేసరికి ఇక అటునుండి అటే తిరిగి పోదామనిపించింది రామచంద్రకు!

ఇంతదాకా వచ్చాక వెళ్ళడమెందుకు??

ఈ సారయ్య ఏ క్షుద్రదేవతా ఉపాసకుడో కావచ్చుకదా! అని రాం వాకిట్లోనే కాసేపు కూర్చున్నాడు.

కొంచెం సేపటికి సారయ్య వాకిట్లోకి వచ్చాడు.

"దొరా, దొరా!" లంబాడీలు సారయ్యను చుట్టు ముట్టారు.

"అరే! గాలి దయ్యానికి ఇంకా మూడు కోళ్లు కావాలట" అన్నాడు సారయ్య.

"బాంచను దొరా! నీ కాళ్ళకు మొక్కుతా. కోళ్ళులేవు ఇంకా"

ఓ లంబాడీ సారయ్య కాళ్ళ వీద పడ్డాడు.

సారయ్య వాళ్ళను విదిలించుకొని దూరంగా జరిగాడు.

"అరే, గాడిద కొడకా! గాలి దయ్యం నీ ఆడదాన్ని తినేస్తుందిరా - అప్పుడు లబో దిబో మంటే లాభం లేదు. చూస్కోరి!"

"అయ్యో దొరా! కోళ్లు ఎక్కడి నుండి తెత్తును?"

"ఏం చేస్తావో చేస్కో. సాయంత్రానికి కోడి కావాలి ఒకటి పొండి, పొండిక".

గుంపును బయటికి తోలేశాడు సారయ్య.

రామచంద్ర ఒక్కడే మిగిలాడు.

రామచంద్ర వైపు పైకీ కిందికీ చూశాడు సారయ్య - "ఊఁ - ఊఁ ! ఇది బాణావతి చేష్ట. పద లోపల ముగ్గులో కూర్చో".

"ఎవరు?" రాం అడిగాడు.

"నీవే! నీ దయ్యం సంగతి తేలుస్తా".

"దయ్యం నాకు కాదు...".

రాం మాటను సారయ్య వినిపించుకోలేదు.

"దయ్యం పట్టినోడెవడూ నాకు దయ్యమని ఒప్పుకోడు. రారా!"

రామచంద్ర మాట్లాడబోయాడు.

సారయ్య చూరులోంచి ఓ వేపమండను గుంజి రెండు సార్లు ఝుళిపించి "మేడారం సమ్మక్కా! సారలక్కా! భళీ-భళీ" అని అరిచాడు.

రాం నివ్వెరబోయి చూస్తున్నాడు.

"ఆ చూపు, అసలైన దయ్యం చూపు. రా! ముగ్గులో కూకో" అని మళ్ళీ అరిచాడు సారయ్య.

రామచంద్ర మాట్లాడబోయాడు.

సారయ్య రాంను మాట్లాడనివ్వలేదు.

"బాబో! దయ్యం నాకు కాదు" గబాలున పెద్దగా అరిచాడు రాం.

"యాద్గిరీ! యాద్గిరీ!" సారయ్య కేకపెట్టాడు.

యాదగిరి పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"పట్టుకో - పట్టుకో ఈయన్ను. నాకు దయ్యం లేదంటూ అరుస్తాండు".

యాదగిరి రామచంద్రరావును చూశాడు.

"దొరా! ఈనెవరో నీ కెరికేనా? (ఈయనెవరో నీకు తెలుసా?)" యాదగిరి సారయ్యతో అన్నాడు. సారయ్య అనుమానంగా చూశాడు.

"మన సుబేదారి కాలేజీలో, సారు(టీచర్)".

"గట్టనా! నాకేమెరిక? (అట్లాగా! నాకేం తెలుసు?)" అన్నాడు సారయ్య క్షమాపణ కోరుతున్న కంఠస్వరంతో.

"రండి, సారూ! రండి" లోపలికి ఆహ్వానించాడు సారయ్య రామచంద్రను.

రాం, యాదగిరి ఇద్దరూ లోపల గదిలోకి పోయారు. సారయ్య కూర్చున్నాడు.

ప్రక్కనే యాదగిరి కూర్చున్నాడు.

ఎదురుగా రాం కూర్చున్నాడు.

సారయ్య అడిగాడు, "ఏం పనిమీద వచ్చినారు సారూ... మిమ్మల్ని నేను చూడలే ఇంతకు మున్ను".

"మా స్నేహితుడొకడికి దయ్యం కన్పిస్తున్నది. దాన్ని గూర్చి అడుగుదామని వచ్చాను" అన్నాడు రాం.

"గట్లనా! మంచిది - మంచిది. యాద్గిరీ, పువ్వు ప్రశ్నగిటు పట్టకరా".

యాదగిరి ఓ దస్త్రం తెచ్చి సారయ్య కిచ్చాడు.

సారయ్య నాలుగు పచ్చిపోకలు నోట్లో వేసుకొని మూడు తమలపాకులకు సున్నం రాసి కొంచెం జర్దావేసి నోట్లో పెట్టుకున్నాడు.

"సారూ! మీరో పువ్వు పేరు చెప్పండి!"

"మల్లెపువ్వు" అన్నాడు రాం.

"మల్లెనా! గట్లా గట్లా చెప్పండి" అంటూ లేచి తుపుక్కున ఉమ్మేసి వచ్చి మళ్ళీ కూర్చున్నాడు.

"సారూ! ఓ దేముడి పేరు చెప్పండి"

"స్వయంభువు!"

"గదేం పేరు సారూ?"

"అదె, మన ఖిల్లా దగ్గర లేదూ!"

"గది శంబుని గుడిసారూ!"

"అదే నేనన్నది"

"గట్లనా! శంభుడు" అని వల్లించుకున్నాడు సారయ్య.

"సారూ! మీకు నచ్చిన ఓ పండు పేరు చెప్తరూ?"

'మామిడి పండు"

"గట్టనా! మామిడి పండు" అని సారయ్య రెండు మూడుసార్లు అనుకున్నాడు.

మళ్ళీ లేచి ఒక్కసారి గబుక్కున ఉమ్మేశాడు.

"మల్లె, మామిడి, శంభుడు. సారూ! ఇది భానుమతే! అనుమానం లేదు. జల్దీ మనిషిని తీసుకురండి, ఖోషిష్ చేయకండి( ఆలోచిస్తూ కూర్చొవద్దు)".

"భానుమతా! అంటే ?" రాం ప్రశ్నించాడు.

"చెప్పరా భానుమతి గూర్చి".

సారయ్య యాదగిరిని పనికి పురమాయించి మళ్ళీ బయట ఉమ్మేసి వచ్చాడు.

యాదగిరి భానుమతి అంటే ఏమిటో వివరించాడు, సగం తెలుగు సగం ఉర్దూ కలసిన భాషలో.

అతడు చెప్పిన విశేషమేమిటంటే తెలంగాణా పల్లెల్లో భానుమతి అనే విద్య బాగా వ్యాప్తిలో వుంది. దానినే, భాణావతి అనీ, లేక చేతబడి అని అంటారు. మనకు ఎవరిమీదనైనా ద్వేషం వుంటే, ఒక మంత్రవేత్తను పిలిచి అతడి సాయంతో మన శత్రువు మీదికి ఈ భానుమతిని ప్రయోగించాలి.

హంటర్ రోడ్ దగ్గర స్మశానంలోకి అర్ధరాత్రిపూట ఓ బొమ్మను తీసుకొని పోవాలి. దాని మీద మేకులు దిగగొట్టాలి. బొమ్మకు కాళ్ళూ చేతులూ కట్టేయాలి. కాస్త సారా మంత్రగాడు తాగి మరి కొంచెం బొమ్మకు తాగించాలి. (గుడ్డ బొమ్మ అయితే సారాలో తడుస్తుంది, కొయ్య బొమ్మ అయితే ఊరికే బొమ్మ నెత్తిని కాసిని చుక్కలు చల్లాలి) ఆ తర్వాత పిండితో ముగ్గుపెట్టి ఆ ముగ్గుమీద పసుపూ కంకుమా చల్లి నిమ్మకాయలు కోయాలి. కోసి బొమ్మను ఆ ముగ్గు మధ్య పెట్టాలి. దీనితో బాణావతి ప్రారంభమవుతుంది.

మంత్రగాడు ఒక ఎముకతో ఇక్కడ బొమ్మ పొట్టమీద కొడితే అక్కడశత్రువు కడుపు నొప్పితో గిల గిల కొట్టుకుంటాడు. ఇక్కడ బొమ్మతల తిప్పితే అక్కడ శత్రువు తల తిరిగి కింద పడిపోతాడు. మంత్రగాడు ఇక్కడ బొమ్మకు ఒక చేయి విరిస్తే అక్కడ శత్రువు ఎముక ఫ్రాక్చరైపోతుంది.

ఇదీ కథ.

యాదగిరి చెప్పినదంతా రామచంద్రరావు విన్నాడు.

మధ్యలో రాం ఏదో ప్రశ్న వేయబోయాడు కానీ, సారయ్య చేతి సైగతో వారించాడు.

ఆ తర్వాత సారయ్య తాను నయం చేసిన కొన్ని బాణావతి కేసులూ, తాను ప్రయోగం చేసిన కొన్ని బాణావతి కేసులూ చెప్పాడు. అన్నీ కథలు చెప్పినట్లు చెప్పాడు. సారయ్య ఒకరి ఇంటి మీద ప్రయోగం చేశాడట! ఆ ఇంట్లో పెట్టెలో గుడ్డలు పెట్టెలోనే ఉండేవి, లోపలివి తగలబడి పోయేవి. ధాన్యం బస్తాలలోనే వుండేది, విప్పి చూస్తే లోపల బూడిద, పచ్చళ్లు జాడీలో వుండేవి, తీసిచూస్తే లోపల పురుగులు.

ఉన్నట్లుండి రాత్రికి రాత్రి ఇంటిమీద రాళ్ళూ వచ్చి పడేవి.

నాలుగు దిక్కుల నుండి ఒకేసారి వచ్చిపడేవి. వెళ్ళి చూస్తే ఎవరూ కన్పడేవారుకాదు.

సారయ్య ప్రయోగించే దయ్యాలు ఒక్కొక్కప్పుడు శత్రువు ఇంటి ముందు ఎముకలతో ముగ్గులు పెట్టి రక్తంతో బొట్టు పెట్టివచ్చేవి.

సారయ్య గట్టిగా "సారక్కా! సమ్మక్కా!" అని అరిస్తే చాలు మేడారంనుంచి రెండు దేవతలు అడవి మధ్యగుండా పరుగెత్తుకొంటూ వచ్చి గుమ్మంలో నిలబడి "ఏమి ఆజ్ఞ?" అని వినయంగా నమస్కరిస్తాయి.

మేడారంలో పెద్ద జాతర జరుగుతుంది.

దానికి లక్షలాదిమంది జనం వెళ్తారు.

ఓ కోయపిల్లవాడు వెదురు బొంగులు పట్టుకొని పరుగెత్తడంతో జాతర ప్రారంభమవుతుంది.

సారయ్య ఆ జాతర సమయంలో సారలమ్మను ఉపాసిస్తాడు. దానితో అతడికి సారలమ్మ ప్రత్యక్షమై భానుమతి శక్తులు ఏయేడుకాయేడు ఇస్తుంటుంది. ఇదీ సారయ్య చెప్పిన వృత్తాంతం.

రాం అంతా శ్రద్ధగా విన్నాడు.

వింటున్నకొద్దీ రాం మనసులో ఏదో భయం బయలుదేరింది.

ఇదంతా నిజమా? అబద్ధమా??

అనవసరంగా తానో మంత్రవాది చేతుల్లో ఇరుక్కోని పోలేదు కదా?

ఇతడు చెప్పేవన్నీ నిజమే అయితే, కోపం వస్తే సారయ్య తనమీద ఓ సీసాలోంచి గాలిదయ్యాన్ని తీసి ప్రయోగిస్తే - ఏమో?"

"ఫో. నాలుగు కోళ్ళూ, రెండు సారా సీసలూ తీసుకురా, లేకుంటూ చూడు" అని స్మశానంలో రాం బొమ్మను ముగ్గుల మధ్య పెట్టి మేకులుకొడితే?

రాం ఇలా ఆలోచించే సరికి గుండెదడ బయలుదేరింది.

"సారయ్యా! ఇప్పుడు మనం ఎవరికీ భానుమతి (చేతబడి) చేయనక్కరలేదు. మా వాడికొకడికి దయ్యం కనిపిస్తున్నది. అది నిజమా - అబద్ధమా? అట్లా ఎందుకు కనిపిస్తున్నది? అది తేల్చుకోవాలి" అన్నాడు రాం.

"గదే, సారూ! నేను చెప్పున్నది. ఎవరో మీ దోస్తు(స్నేహితుడు) మీద భానుమతి తోలిన్రు. దాన్ని మనం తిప్పి కొట్టాల. అప్పుడా భూతం తోలినోణ్ణి తిండిపెట్టమంటది. గొర్రెల్ని తెమ్మంటది, బర్రెల్ని తెమ్మంటది. పెట్టలేకపోతే చివరకు వాణ్ణే విరుచుకు తింటది... అరే యాద్గిరీ! వాకిట్లోకెవరో వచ్చిండ్రు సూడు".

రాంతో సారయ్య ఈ విషయాలు చెపుతుండగానే ఇంకో లంబాడీ వాడు వచ్చాడు.

ఆ లంబాడీ వాడికి రాత్రిపూట కలలు వస్తున్నాయట. అందులో భూతాలు కనబడుతున్నాయట.

"ఒక్క నిమిషం సారూ!" అని రామచంద్ర కేసును ప్రక్కన బెట్టి సారయ్య లంబాడీవాడి కేసును పట్టుకున్నాడు. ఎందుకంటే లంబాడీ కేసు ఎమర్జెన్సీలాగుంది.

"అరేయ్ ఇటురా!"

లంబాడీ వచ్చాడు.

"కూకో"

కూర్చున్నాడు.

"యాద్గిరీ! కోడిగుడ్డు ఇటుపెట్టు".

యాదగిరి కోడిగుడ్డు తీసుకుపోయి సారయ్య ముందు పెట్టాడు.

సారయ్య కోడిగుడ్డులో చూశాడు.

"ఆఁ-ఆఁ! గుడ్డుమీద నీ దయ్యం కన్పడిందిరా. ఇది లాంబాడీ దయ్యమే"

"ఔ,ఔ. మొన్న మా చిన్న మామ చచ్చిండు".

"ఆఁ! వాడే, దయ్యమై నిన్ను పట్టిండు".

"దయ్యం నాకుకాదు, మా ఆడోళ్ళకి".

"ఓహో! గట్లనా! నీకు కాదా?" అని సారయ్య కోడిగుడ్డు పైది కిందికీ, కిందిది పైకీ తిప్పి "ఆఁ ఆఁ! గిప్పుడు నీ పెళ్ళాం కన్పిస్తున్నదిరా కోడి గుడ్డులో. ఇంకపో రెండు కోళ్ళు, పది రూపాయలూ తీసుకురా. రేపు మబ్బులో(తెల్లవారగట్ల) రా!".

"అబ్బో! పదిరూపాయలేడ తెత్తాను".

"సాలే! (ఓ తిట్టు) దయ్యం పెళ్ళాన్ని పీక్కతింటే అది చస్తే సౌరుపయ(వంద రూపాయలు) నుక్సానవుతోది(దండగవుతాయి) పది రూపాయలకు ఎడుస్తవు, పోరా బే, పో".

సారయ్య కోడిగుడ్డు ప్రశ్న చెప్పటం ముగించి లంబాడీ వాణ్ణి తరిమేశాడు.

రాం ఈ తంతునంతా పరిశీలిస్తూనే వున్నాడు. సారయ్య దగ్గరికి అంతా లంబాడీలే ఎక్కువగా వస్తున్నారు. ఈ సారయ్యలాంటి వాళ్ళు తెలంగాణాలో అన్ని గ్రామాల్లోనూ వున్నారట.

గ్రామ ప్రజలను బెదిరించి కోళ్ళూ, మేకలూ, సారాయి మంత్రగాళ్ళు గుంజుకుంటుంటారని, అమాయికులైన లంబాడీ స్త్రీలను చెరుస్తూ వుంటారనీ లోగడ రాం విన్నాడు.

ఇప్పుడు కన్నాడు.

"బుద్ధి తక్కువై వచ్చాన" ని చెంపలు వేసుకున్నాడు రాం. సారయ్య మళ్ళీ లోపలికి వచ్చాడు.

"సారూ! దయ్యం పట్టినోడు ఎక్కడున్నడు? తోలు కొస్తరా(తీసుకొని వస్తారా?)"

"ఆయన చౌరస్తాలో బ్యాంకులో వున్నాడు - పెద్ద ఉద్యోగి".

సారయ్య నివ్వెరపోయాడు.

"గెట్లా! చౌరస్తా బాంకిలోనా? అడన, నేను మొన్న 'లోను'కు దరఖాస్తు ఇచ్చుంటిని సారూ" అని సారయ్య ఆలోచనలో పడ్డాడు.

కొంచెంసేపు ఆలోచించి "సారూ! వరంగల్‌లో ఆకారపోళ్ళ గుడిదగ్గర జాలాపతి లింగయ్య వున్నడు. ఆయిన దగ్గరికి పోండి సారూ! గిదేదో పెద్ద కేసు లెక్కనున్నది" అని పుష్పం ప్రశ్న దస్త్రాన్ని చుట్టివేశాడు.

బ్యాంక్ ఆఫీసరు అనేసరికి సారయ్య జారుకోవడంచూసి, యాద్గిరి మూతికి చెయ్యి అడ్డం పెట్టుకుని చాటుగా తనలో తాను నవ్వుకున్నాడు.

ఆ నవ్వుకు యాద్గిరి కనుబొమ్మలూ, బుగ్గలూ ఊగుతున్నాయి. రాం 'బతుకుజీవుడా' అని బయట పడ్డాడు.

# 6

ఆషాఢ శుద్ధ త్రయోదశి వచ్చింది.

"మాధవ్! రేపు చతుర్దశి. ఎల్లుండి పూర్ణిమ. మన ఎక్స్‌పరిమెంటు మళ్ళీ మొదలు పెట్టాలి రేపు. నా ఊహ ప్రకారం రేపు నవ్వులు విన్పడతాయి. ఎల్లుండి మనిషి కన్పడుతుంది" అన్నాడు రాం మాధవ్‌తో.

"రాం! నేనింక ఈ వియోగాన్ని భరించలేనురా".

"అలా బీద పలుకులు పలికి లాభం లేదు. సమయం వస్తున్నప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. మనం ఈ అవకాశాన్ని దాటి పోతే మళ్ళీ నెలదాకా దిక్కులేదు" అన్నాడు రాం.

"అరేయ్! ఈసారి గుడిలో నువ్వుకూడా నాతోబాటు కూర్చోరా" అన్నాడు మాధవ్.

రాం ఆలోచించాడు.

"అలాగే! కాని మరో మనిషి వున్నాడని ఆమె అసలే రాకపోతే..."

"అదీ నిజమే!" అన్నాడు మాధవ్ ఆలోచిస్తూ.

"పోనీ - ఇలా చేద్దాం. ఈసారికి నేను రాను. మామూలుగానే నీవొక్కడివే వెళ్ళు. అక్కడ ఒక టేప్‌రికార్డరు పెడదాం. అది మీ ధ్వనుల నన్నింటినీ రికార్డు చేస్తుంది. అలాగే నీవొక కెమరా తీసుకొనిపో. వీలుచూచుకొని ఓ ఫోటో తియ్యి. ఈ సారికి ఈ ఎక్స్‌పరిమెంటుచాలు" అన్నాడు రాం.

మాధవ్ 'సరే' అన్నాడు.

"ఇంకో విషయం గుర్తుంచుకో! ఆమెతో మాట్లాడేటప్పుడు సాధ్యమైనన్ని ఎక్కువ వివరాలు సేకరించేందుకు ప్రయత్నించు. ఆమె పేరు కూడా తెలుసుకో".

"ఎలారా?" అన్నాడు మాధవ్.

రాం కొంచెం ఆలోచించి, "ఆమె నిన్ను సోమూ అంటున్నది - అంటే ఆమె దృష్టిలో నీ పేరేదో సోమశేఖరుడో, సోమసుందరుడో అయివుంటుంది. 'మందర నుంచి ఎప్పుడు వచ్చావు?' అని అడుతున్నది. అందుకని నీవు ఇలా చెయ్యి. 'మందరలో నాకు జబ్బుచేసి జ్ఞాపకశక్తి తగ్గిపోయింది. నిన్ను గుర్తు పట్టలేకుండా వున్నాను' అను. దానితో ఆమె తనను నీచేత గుర్తుపట్టించుకోవడం కోసం తన విషయాలన్నీ చెప్పితీరుతుంది. వాటి నన్నింటినీ మన టేప్ రికార్డు చేస్తుంది. ఎలా వుంది ఐడియా?"

"భేషుగ్గా వుంది" అన్నాడు మాధవ్.

ఆషాఢ శుద్ధ చతుర్దశి వచ్చింది.

శిథిల మంటపంలో ఓ రాతి పక్కన సాయంత్రం టేప్ ఆన్ చేసి రాం రోడ్డుమీదకి వచ్చేశాడు.

తర్వాత మాధవ్ వెళ్ళాడు.

కొంచెం సేపటికి చంద్రోదయమైంది.

మాధవ్ పరిశీలనగా చూస్తున్నాడు.

చంద్రోదయమైన కొద్ది క్షణాలకు నవ్వులు విన్పించాయి. అవే నవ్వులు! అదే కంఠ స్వరం!

సెలయేరు పారినట్టు, చంద్రుడు ద్రవించి స్రవించినట్లు, వీణలు వేగంగా మీటినట్టు -

వేయి కోయిలలు కూసినట్టు

కిల కిలా నవ్వులు - కల కలా [illegible]

మాధవ్ మంట- ముంట[illegible]

కొంచెం సేపుండి నిట్టూరుస్తున్న ధ్వనులు.

తనలో తాను ఓ స్త్రీ ఏడుస్తున్న శబ్దం...

మాధవ్ గడియారం చూచుకుంటున్నాడు.

ఆ శబ్దాలను శ్రద్ధగా గమనిస్తున్నాడు.

ఎటునుంచి వస్తున్నాయో పోల్చుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు

కొంతసేపటికి ధ్వనులు ఆగిపోయాయి.

మాధవ్ మళ్ళీ గడియారం చూసాడు.

రేడియం డయల్‌లో టైమ్‌ను పోల్చుకున్నాడు. నవ్వులు మొదలైన దగ్గరినుండి ఓ పదిహేను నిమిషాలపాటు ధ్వనులు విన్పించినట్టు తేలింది.

మాధవ్ అలాగే మరికొంత సేపు కూర్చున్నాడు. ఏమీ ప్రయోజనం కన్పించలేదు.

తొమ్మిదిగంటలైన తర్వాత మాధవ్ టేప్‌ను తీసుకొని బయటకు వచ్చాడు.

రోడ్డుమీద రాం అలాగే నిలబడి వున్నాడు.

"ఏరా! ఏమయింది?" ఆదుర్దాగా ప్రశ్నించాడు రాం.

"ఆమె మళ్ళీ నవ్వింది రా!"

"వెరీ గుడ్! ఇంకా ?"

"టైం నోట్ చేశాను. సరిగ్గా ఏడు గంటల నుండి ఏడుంబావు వరకు విన్పించాయి నవ్వులు, నిట్టూర్పులు".

"దట్స్ గుడ్! పదిహేను నిమిషాల డ్యూరేషన్‌లో జరుగుతున్నదన్నమాట ఈ కథ. ఇక ఇంటికి పద".

ఇంటి ముఖంపట్టారు ఇద్దరూ.

మాధవ్ రీడింగు రూంలోకిపోయి తలుపులు వేసుకున్నారు.

మెల్లగా టేప్ ఆన్ చేశారు.

రామచంద్ర, మాధవ్ ఇద్దరూ ఆత్రుతతో టేప్‌వంక చూస్తున్నారు.

టేప్ తిరగడం మొదలు పెట్టింది.

రాం, మాధవ్ ఒకరి ముఖం ఒకరు చూచుకున్నారు.

టేప్ తిరుగుతున్నది నిశ్శబ్దంగా!

ఏ నవ్వులూ లేవు, ఏ నిట్టూర్పులు లేవు!

"ఏమిట్రా ఇది?" రాం అడిగాడు.

"అదే నాకు అర్థం కావడం లేదు. నేను స్పష్టంగా నవ్వుల గలగల విన్నాను. నిట్టూర్పులు విన్నాను" అన్నాడు మాధవ్.

"నీవు వినడమన్నా అబద్ధం కావాలి. లేక టేప్ రికార్డర్ చెడిపోయైనా వుండాలి" అని రాం రికార్డరును పరిశీలించాడు.

రికార్డర్‌ను ఆన్‌చేసి మాధవ్ మాటలను నాల్గింటిని రికార్డు చేశాడు.

చక్కగా విన్పించాయి.

రాం తెల్లబోయాడు.

"నేను విన్నదీ నిజమే. రికార్డరు చెడిపోలేదన్నదీ నిజమే! అంటే ఆమె ధ్వనులను ఈ రికార్డర్ రికార్డు చేయడంలేదని అర్థం" అన్నాడు మాధవ్ ఆలోచిస్తూ.

"అయివుండవచ్చు" అన్నాడు రాం కూడా కొంచెం ఆలోచించి.

"అరే మాధవ్! అదే నిజమయ్యే పక్షంలో రేపు కెమరా ఆన్‌చేసి పెట్టడం కూడా ఇక వ్యర్థమే. ఆమె ధ్వని రికార్డరుకు అందనప్పుడు ఆమె రూపం కూడా ఫ్లాష్‌కు అందకపోవచ్చు".

"అయితే రేపు ఏం చేయమంటావు?" అన్నాడు మాధవ్.

"రికార్డరు ఆన్ చేసి వుంచుదాం ఇవ్వాల్టిలాగే. నష్టమేముంది? కెమెరా మాత్రం తీసుకొని పోవద్దు. కెమెరాతో ఎక్స్‌పరిమెంటు అవసరమైతే నేను మరోసారి వచ్చి చేస్తాను స్వయంగా" అన్నాడు.

"రాం! నా బ్రతుకును ప్రయోగశాలలోనే గడిపిస్తావా? నాకామె దక్కుతుందా - దక్కదా?"

మాధవ్ దిగులుగా ముఖం పెట్టాడు.

రాం మాధవ్ చుబుకాన్ని పట్టుకొని వూపి, జాలిగా ఓ నవ్వు నవ్వాడు.

"పొద్దుపోయింది. నేనిక వెళ్తాను. రేపు సాయంత్రం ఏడు నుండి ఏడుంబావు వరకు పదిహేను నిమిషాలు ఆమె మాట్లాడుతుంది. సిద్ధంగా వుండు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

తెల్లవారింది.

ఆషాఢ పూర్ణిమ వచ్చింది.

ఉదయమే లేచి రాం ఆనందరావు ఇంటికి వెళ్ళాడు. ఆనందరావు ఏదో చదువు కుంటున్నాడు.

"రండి... రండి! ఏమిటిలా ఉదయమే వచ్చారు?" అని ఆహ్వానించాడు ఆనందరావు రామచంద్రను.

"ఏదో చదువుతున్నట్లున్నారు. డిస్టర్బ్ చేశానా?" అంటూ రాం లోపలికి వచ్చాడు.

"లేదు, లేదు. ఫస్టియర్ ఎడ్మిషన్స్ కాలేదు. సెకండియర్ క్లాసెస్ మాత్రం మొదలు పెట్టాం మొన్ననే. లెక్చర్స్ ప్రిపేరవుతున్నాను. ఆఁ, ఏమిటి విశేషాలు?"

రామచంద్ర తన నోట్సును ఆనందరావుకు చూపించి విషయం వివరించాడు.

ఆనందరావు దానిని శ్రద్ధగా పరిశీలించాడు.

పరిశీలించిన తర్వాత ఇలా అన్నాడు -

"దీపకంబం అనేది వైరి సమాసం. దీనిని పన్నెండవ శతాబ్దపు కవులు వాడారు. ముఖ్యంగా పాల్కురికి సోమనాథుని వంటి వారు. సోమనాథుడు వరంగల్‌వాడు. వరంగల్‌లో పన్నెండో శతాబ్దంలోని వ్యావహారిక పదాలు చాలా ఆయన గ్రంథస్థం చేశాడు. అలాగే 'వాడు' అనే రూపం కూడా ఆనాటిదే! 'వాడు' అనడానికి వాళ్ళు 'వాండు' అనేవారు. 'పగిదివోలె' అని మనము అనము. 'ఈ వెన్నెల అమృతంవలె వుంది' అంటావు. లేదా 'అమృతం పగది వున్నది ' అని వ్రాస్తాము. కాని పన్నెండో శతాబ్దంలో 'వెన్నెల అమృతం పగిది వోలె వున్నది" అనేవారు. దీనిని ఉపమావాచక ద్విరుక్తి అంటాం మేము వ్యాకరణంలో. దీనిని బట్టి ఈ వాక్యాలు, ఈ భాషా, కాకతీయుల నాటిదని స్పష్టమవుతున్నది" అని తేల్చి చెప్పాడు ఆనందరావు.

రాం దీర్ఘంగా ఆలోచించి నిట్టూర్చాడు.

ఈ పదాలన్నీ మాధవ్ కల్పించలేదనీ, నిజంగానే వున్నాయనీ తేలిందన్నమాట!

ఈ మాటలన్నీ ఆమె అంటున్నది.

ఆమెకు ఇరవయ్యవ శతాబ్దపు భాష తెలియదు. పన్నెండవ శతాబ్దపు తెలుగులో మాత్రమే మాట్లాడుతున్నదని రుజువైంది ఇప్పుడు.

"ఆనందరావుగారూ! పని పడ్డప్పుడు మళ్ళీ వస్తాను" అని లేచాడు రాం.

"పని పడకపోయినా మీరు వెంట వెంట రావాలి. ఇది బొత్తిగా నిర్జన ప్రదేశం. ఓ అరణ్యంలా వుంటుంది. చెట్టులేని అరణ్యం. అందుకే దీనికి విద్యారణ్యం అని పేరు పెట్టారు మా వాళ్ళు" అన్నాడు ఆనందరావు. రాం ఆనందరావు ఇంటి నుండి బయటపడ్డాడు. ఇంటికిపోయి స్నానం, భోజనం ముగించి కాలేజీకి వెళ్ళాడు.

కాలేజీలో వున్నాడనేకాని మనస్సంతా ఎక్కడో ఆలోచిస్తూనే వుంది.

'నాకు తెలుసు. మాధవ్ ఆఫీసులో కూర్చొని వుంటాడే కాని అతడి మనస్సు మనస్సులో వుండదివ్వాళ' అనుకున్నాడు రాం.

మెల్లగా సాయంకాలమైంది.

పదహారు కళలతోనూ ఆకాశంలో వ్యోమ గురువు వికసించాడు వ్యాసపూర్ణిమనాడు.

టేప్ రికార్డర్ ఆన్‌చేసి ఓ స్తంభం చాటున పెట్టి మాధవ్ కూర్చున్నాడు.

చంద్రోదయమై అప్పుడే కొద్ది గడియలైంది.

ఉన్నట్లుండి శిథిల మంటపం విచిత్రమైన కాంతితో మెరిసింది. ఇదివరకెన్నడూ చూడని కాంతి.

మంటపంలో తూర్పు వైపున ఒక శిల్పం వుంది.

ఆ విగ్రహం ఎందుకో ధగధగా మెరిసినట్లు కనిపించింది మాధవరావుకు.

విస్మయంతో మాధవ్ అటే చూస్తున్నాడు.

విగ్రహం కదిలినట్లనిపించింది.

విగ్రహంలో నుండి గాజుల గలగలలు విన్పించాయి.

'నాకేదో భ్రమకలుగుతున్నది. నా మనస్సు చలిస్తున్నది' అనుకున్నాడు మాధవ్.

ఒకసారి తన శరీరాన్ని తానే గిల్లి చూచుకున్నాడు - నొప్పి పుట్టింది.

'అంటే ఇది కలకాదు, భ్రమకాదు - నిజమేనన్నమాట' అనుకున్నాడు.

ఇలా అనుకునే లోపలే అందాల సుందరివచ్చి మాధవ్ ఎదుట నిలబడివుంది.

అదే రూపం - అదే హొయలు - అవే వేషభూషలు!

ఈమె ఎటునుండి వచ్చింది?

విగ్రహం చాటునుండా?

విగ్రహం లోపలినుంచా?

లేక విగ్రహం కింద ఏదైనా రహస్య సొరంగంవుందా?

అందులోనుంచి వస్తున్నదా?

వస్తే ఎందుకు వస్తున్నది?

ఇలా ఆలోచించే లోపలే చిరునవ్వు, నవ్వుతూ, "సోమూ!" అని ఆమె పలుకరించింది.

ఆ నవ్వులు పారిజాతాలు రాలినట్లు జారాయి మంటపంలో. ఇవ్వాళ ఆమె ఎందుకో లోగడకన్నా నూరింతలు అందంగా వుంది.

ఆమె కళ్ళల్లో కోటి స్వయంప్రభలు వెలుగుతున్నాయి. పెదవులమీద దాసాని పువ్వులశోభ -

చెంపలు కెంపులై మెరుస్తున్నాయి.

సమున్నతమైన వక్షస్థలం మీద ఆమె దాల్చిన సన్నని వస్త్రం పాము కుబుసంలా రెపరెపలాడుతున్నది.

ఆమె మాధవ్ దగ్గరకు వచ్చింది.

రెండు చేతులతోనూ మాధవ్ పాదాలకు నమస్కరించింది.

మాధవ్‌కు తాకీ తాకనట్లు అనిపించింది.

ఏదో గాలి తగిలినట్లు -

ఏదో కలలో జరుగుతున్నట్లు.

'సోమూ!' ఆప్యాయంగా పిలిచింది ఆమె. వచ్చి మాధవ్ పక్కనే కూర్చున్నది.

మాధవ్ చేతులను తన చేతులలోకి తీసుకున్నది. మాధవ్‌కు చేతులను ఎవరో అదృశ్యశక్తి కదిలిస్తున్నట్లు అనిపించింది.

అప్రయత్నంగానే చేతులను కదిలించాడు.

ఆ రెండు చేతులనూ ఆమె ముద్దుపెట్టుకొంది.

మాధవ్ రెండు అరచేతులనూ తన బుగ్గలకు ఆనించుకొంది -

"సోమూ! ఏమిటి మాట్లాడవు? ఎందుకు పూర్వంలాగా కబుర్లు చెప్పవు?"

"నా పేరు సోముయేనా?" మాధవ్ ప్రశ్నించాడు.

ఆమె నివ్వెరపోయింది. "మందరలో నీకెవరైనా మందు పెట్టారా ఏమిటి? ఇందులూరి అన్నయ్య ఎందుకైనా సమర్థుడే! నీ పేరు నీవు మరచిపోయావా?"

"ఔను దేవీ! నేను మరిచిపోయాను. నాకేమిటో అంతా భ్రమ కలుగుతున్నట్లుగా వుంది. వెనుకటి విషయాలేవీ జ్ఞాపకం రావడం లేదు... ఇలా ఎందుకు జరుగుతున్నదో తెలియడంలేదు!" మాధవ్ రాం చెప్పిన పాఠం చక్కగా వల్లించాడు.

"సోమూ - సోమూ! ఎందుకిలా అయిపోయావు సోమూ? నీ దేవినే నీవు మరచిపోయావా? ఎంతకాలానికీ నీవు రాకపోతే నేనప్పుడే అనుకొన్నాను - ఇలాంటిదేదో జరిగివుంటుందని..." ఆమె కన్నుల వెంట ముత్యాలు రాలాయి.

అవి చెంపలమీదుగా జారి మాధవ్ రెండుచేతులలోనూ పడ్డాయి.

మాధవ్‌కు రెండు నీటిబిందువులు తాకీ తాకనట్లు అనిపించింది.

"సోమూ! నీకేమీ జ్ఞాపకం రావడంలేదా?"

"లేదు దేవీ! నాకెందుకో గతమంతా మరచిపోయినట్లనిపిస్తున్నది. నీవెవరో నాకు తెలుసు. కాని నాకేమవుతావో ఏం పరిచయమో గుర్తుకు రావడం లేదు..."

ఈ మాటలు విని ఆమె భోరున ఏడ్చింది.

ఓరుగల్లు చుట్టూ వున్న ఏడు చెరువులూ ఒక్కసారి ఘూర్ణిల్లినట్లు అనిపించింది.

ఆమె మాధవ్ చేతుల్లో వాలిపోయింది.

ఎత్తైన ఓరుగల్లు రాతికోట జలజలా రాలిపోయినట్లనిపించింది.

"సోమూ! నన్ను కూడా మరచిపోయావా సోమూ? నా పేరు కామసాని అని కూడా నీకు గుర్తు లేదా..."

ఓహో! ఈమె పేరు కామసానియా?

"ఔను. నీ పేరు కామసాని అనీ, నిన్ను నేను ముద్దుగా దేవీ అని పిలుస్తాననీ గుర్తువుంది. కాని నేనెవరో నాకు గుర్తుకురావడం లేదు దేవీ!"

ఆమె మళ్ళీ ఏడ్చింది.

"సోమూ! నీకు మతిభ్రమణం కలిగింది. మందర గోళకీ మఠంలోని శివాచార్యుడు నీమీద ఏదైనా ప్రయోగంచేశాడో ఏమో? అయ్యో! ఎంత కష్టం వచ్చింది నాకు?" ఆమె మళ్లీ ఏడ్చింది.

"సోమూ! నీపేరు భళ్ళాల సోమేశ్వరుడని నీకు గుర్తుకు రావడం లేదా?"

"దేవీ! నీవు చెపితే నాకు గుర్తుకువస్తున్నది!"

కామసాని లేచి కూర్చున్నది."ఈ విషయమేదో అమ్మగారితో చెప్పి తేలుస్తాను. నీకు మతిభ్రమణం కల్గించిందెవరో తెలుసుకొని వాళ్లను పద్మాక్షిగుడిముందు ఎనుమును నరికినట్లు నరికిస్తాను".

" ఏ అమ్మతో? చిన్నమ్మతోనా - పెద్దమ్మతోనా?"

మాధవ్ ఏదో అనాలి కాబట్టి అన్నాడు.

ఎవరో చిన్నమ్మ ఒకతె, పెద్దమ్మ ఒకతె ఉండకపోతారా - అని.

"చిన్నమ్మతో ఎందుకు చెపుతాను? ఇందులూరి అన్నయ్యగారి అందాలరాణి ఆమె. నాకు ఆమె సహాయం చేస్తుందా? పెద్దమ్మగారితోనే చెపుతాను, కాదంటే ఆమె దర్వారులోనే ప్రాణత్యాగం చేస్తాను".

మాధవ్ జాగ్రత్తగా ఆమె మాటలన్నీ గుర్తుపెట్టుకొంటున్నాడు.

"సోమూ! నీకు నామీద ప్రేమ పోయిందనీ, రుయ్యమ్మ నీకేదో చేసిందనీ నేనూహిస్తూవచ్చాను. కానీ నీకు గతాన్నంతా మరచిపోయేటట్లుచేసి నామీది నుంచి నీ మనస్సును మళ్లిస్తారని మాత్రం నేనూహించలేకపోయాను సోమూ!"

ఆమె మళ్ళీ దుఃఖిస్తున్నది.

మాధవ్‌కు ఏమిచేయాలో తోచలేదు.

'ఓహో! ఏడ్చినా ఈమె ఎంత అందంగా వుంది?' అని మాత్రం అనుకున్నాడు.

దుఃఖంతో కామసాని కళ్ళు ఎర్ర కలువలైనాయి.

"సోమూ! నేనేం చేయగలను సోమూ?"

"దేవీ! నీవేమీ అనుకోకపోతే నాకో సహాయం చెయ్యి. నాకొక్కొక్క విషయమే మెల్లగా గుర్తుచేయడానికి ప్రయత్నించు. నేను జాగ్రత్తగా నా మనస్సును స్వాధీనంలో వుంచుకొని అన్నీ గుర్తుకు తెచ్చుకుంటాను. దీని వల్ల నా మతి భ్రమణం పోవచ్చు...."

"అలాగే - అలాగే చేస్తానుసోమూ! కాని, నాకీ విషయం ముందు చెప్పు. గోళకీ మఠంలో నీకు ఎవరైనా ప్రయోగం చేసినట్లు అనుమానం వుందా?"

"ఎవరు చేసివుంటారంటావు దేవీ?"

"శివాచార్యుడేమైనా చేశాడా? ఒకవేళ రుయ్యమ్మ చెపితే తప్ప నిజానికి ఆయనకు చేయవలసిన అవసరం లేదు. కాని శివాచార్యుడు సర్వసమర్థుడు. కేవలం తన మంత్రశక్తితోనే మూడు వందల జైనమందిరాలను కృష్ణ నుండి కొండ వరకు నిర్మూలించాడు. విశ్వేశ్వరశంభు దేశికుల ప్రథమ శిష్యుడు శివలింగ శివాచార్యుడే ఈ పని చేశాడని నా ఊహ".

"కావచ్చు... కావచ్చు" అన్నాడు మాధవ్ ఏమనాలో తెలియక.

"లేక నీ శిల్ప సౌందర్యాన్ని విని సహించలేక, మహాదేవరాజు దేవగిరిలో ఏదైనా ప్రయోగం చేయించాడా? - లేక నాయనగారిచే పరాభవించబడ్డ జైన, బౌద్ధ గురువులెవరైనా చేశారా? పాలమూరు కవతల కృష్ణాతీరానికి పారిపోయిన సారిపుత్తుడు ఈ పని చేసినా చేయవచ్చు".

"అతడికి నామీద ఎందుకంత కక్షవుంటుంది?"

"ఎందుకైనా వుండవచ్చు. వాళ్ళ మందిరాల నన్నింటినీ శివాలయాలుగా నీవే నాయనగారి కోరికతో మారుస్తున్నావు కదా! అందుకు కావచ్చు లేకుంటే ఇంత మార్పు నీలో కలుగదు - నీ వేషం నాకర్థం కావడం లేదు. నీ భాష కూడా మారిపోయింది. నీవు మాట్లాడేది త్రిలింగమో, పారశీకమో తెలియనంతగా మారిపోయింది. అతికష్టం మీద అర్థం చేసుకొంటున్నాను".

"జరిగిన దానికి బాధ పడి లాభం లేదు - ఇప్పుడు నీవొక పని చేయాలి దేవీ!"

"ఏమిటి సోమూ?"

"నాకు గతాన్నంతా జ్ఞాపకం చెయ్యి. దానివల్ల నామతి భ్రమణం తగ్గిపోతుందని నా విశ్వాసం -"

"అలాగే సోమూ!... విను" అని ఆమె తన పమిట చెంగుతో తన కన్నీళ్ళను తుడుచుకున్నది.

మాధవ్ ఆమె ఏమి చెపుతుందోనని శ్రద్ధగా వింటున్నాడు.

మాధవ్ ఆమెనే చూస్తున్నాడు.

ఉన్నట్టుండి శిథిల మంటపంలో వెలుగు ఒక్కసారిగా తగ్గినట్లనిపించింది - చూస్తుండగానే ఆమె అదృశ్యమై పోయింది.

మాధవ్ నివ్వెర పోయాడు.

గడియారం చూసుకున్నాడు.

ఆమె వచ్చినప్పటి నుండి పదిహేను నిమిషాలు గడిచింది అప్పటికి - మాధవ్ మంటపం నుండి ఇవతలికి వచ్చాడు.

నంది కివతల అబ్దుల్లా కూర్చొని వున్నాడు.

"అబ్దుల్లా - అబ్దుల్లా! బయట గేటు వద్ద ఒకాయన నిలబడి వుంటాడు చూడు -ఇటు రమ్మను".

అబ్దుల్లా వెళ్ళి, బయటనే నిలబడి వున్న రామచంద్రరావును పిలుచుకొని వచ్చాడు.

రాం శిథిల మంటపం లోపలికి వచ్చాడు.

"ఏమయిందిరా - ఏం మాట్లాడింది?"

"తర్వాత చెపుతాను - ఇప్పుడే చూస్తుండగానే ఆమె అదృశ్యమై పోయింది. రావడం మాత్రం ఇదుగో, ఈ గుమ్మంవైపు నుండి వచ్చింది. వెళ్ళడం ఎటు వెళ్ళిందో తెలియ లేదు".

రాం అటూ ఇటూ చూచాడు.

టార్చి లైటుతో మంటపంలోని ప్రతి రాయినీ పరిశీలించాడు.

"ఏం సార్! ఏమైనా పామో, పురుగో వచ్చిందా?" అబ్దుల్లా ప్రశ్నించాడు.

"లేదులే అబ్దుల్లా!" మాధవ్ అన్నాడు.

"ఏమో సార్! మీరు చీకట్లో ఒక్కరే గుడిలో కూర్చుంటున్నారు. ఎందుకో తెలియదు. దేవుణ్ణి ధ్యానం చేస్తే ఇక్కడ ఈ నంది ముందు కూర్చోండి సార్ - అక్కడ పాములూ వుంటాయి, దయ్యాలు వుంటాయి".

"గుడిలో దయ్యాలుండవు. అవి దేవుణ్ణి చూస్తే పారిపోతాయి" అన్నాడు రాం నవ్వుతూ.

"నిజంగానా? అయితే ఈమె దయ్యం కాదా?" అన్నాడు మాధవ్.

"దయ్యం కాదు - దేవత?" అని రాం టేప్ రికార్డర్‌ను తీసుకున్నాడు.

"పద మాధవ్! పని అయిపోయింది. ఇంక ఆమె కన్పడదు ఇవ్వాళ" అన్నాడు రాం.

ఇద్దరూ రోడ్డు మీదికి వచ్చారు.

అబ్దుల్లా గేటుతలుపు వేసుకున్నాడు.

"అరేయ్! ఆమెకూ, నీకూ ఇవ్వాళ ఏం సంభాషణ జరిగిందిరా?" రాం ప్రశ్నించాడు అలంకార్ టాకీస్ వైపు నడుస్తూ.

మాధవ్ జరిగిందంతా చెప్పాడు.

రాం శ్రద్ధగా వింటున్నాడు.

"నేను, నీవుచెప్పినట్లే మతిభ్రమణం కలిగినట్లు నటించాను రాం, ఆమె ముందు. అది విని ఆమె 'సోమూ! నీ గత చరిత్రనంతా గుర్తుచేస్తాను. దానివల్లనయినా నీవు నావాడివి కావచ్చు' నన్నదిరా!"

"భేష్! మంచి పనిచేశావు. గత చరిత్ర ఏమని చెప్పింది?"

"చెపుదామనుకుంటున్నది. ఇంతలోనే అదృశ్యమైపోయింది".

"అంటే పదిహేను నిమిషాలు అయిపోయా యన్నమాట. మళ్ళీ కన్పడ్డప్పుడు అమె నీ కథా తన కథా తప్పకుండా చెపుతుందిరా!"

"ఎప్పుడు?"

"ఎప్పుడంటే మళ్ళీ కన్పడ్డప్పుడు. అంటే మళ్ళీ వచ్చే పూర్ణిమ నాటికి".

మాధవ్ తెల్లముఖం వేశాడు.

ఆషాడపూర్ణిమ వెన్నెలలో మాధవ్ తెల్లముఖం వేసినట్లు స్పష్టంగా గమనించాడు రాం.

ఇద్దరూ అలంకార్ టాకీస్‌కు ఇవతల కాకతీయ కాలనీకి పోయేవైపు ఓ తూము గోడ మీద కూర్చున్నారు. రాం టేప్ ఆన్ చేశాడు.

టేప్ బర బరా తిరిగింది నిశ్శబ్దంగా.

రాం, మాధవ్‌లు ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. టేప్ తిరుగుతూనే వుంది. మధ్య మధ్య మాధవ్ మాటలు విన్పడుతున్నాయి రికార్డులో.

అలా పదిహేను నిమిషాలసేపు టేప్ తిరగటం గమనించి రాం అన్నాడు, "అరేయ్! నీవు అన్న మాటలన్నీ రికార్డు అయినాయి. ఆమె చెప్పిన చిన్నమాట కూడా రికార్డు కాలేదు!"

"ఎలారా అయితే?"

"చూద్దాం - కానీ కథ ఏమవుతుందో?"

"అరే రాం! ఆమె నన్ను ప్రేమిస్తున్నదిరా - నేనూ ఆమెను ప్రేమించాను".

"నోరుముయ్ మాధవ్! ఆమె మనిషో, పన్నెండో శతాబ్దపు దయ్యమో ఇంకా తేలనే లేదు. ఆమె చేతికి తగలడం లేదు, మాటలు రికార్డుకు అందడం లేదు. అట్లాంటిది మీరిద్దరూ ప్రేమించుకోవడమేమిటి? అది నెరవేరడ మెలాగ?

ఇదేమీ సామాన్యమైన విషయం కాదు - సృష్టిలో ఎక్కడా నేను కనీ వినీ ఎరుగని విషయం.

అలాంటిది నీవు పసిపిల్లవాడిలా ప్రవర్తిస్తే కథ మొత్తం రసాభస అవుతుంది - కాస్త ఓపిక పట్టు, ఏమవుతుందో చూద్దాం".

మాధవ్ ఊరుకున్నాడు గుండెలోని దిగులును అప్పటికి గుండెలోనే దిగమింగి.

మర్నాడు ఉదయం రాం, ఆనందరావు దగ్గరికి పోయాడు. జరిగినదంతా వివరించాడు. ఇద్దరూ పన్నెండో శతాబ్దపు చరిత్రలూ ఆనాటి సాహిత్య గ్రంథాలు తీశారు.

మాధవ్‌కూ, ఆమెకూ నిన్న జరిగిన సంభాషణలో కొన్ని పేర్లూ, సంఘటనలూ వచ్చాయి. కామసాని, భళ్ళాళ సోమేశ్వరుడు, రుయ్యమ్మ, ఇందులూరి అన్నయ్య, శివాచార్యుడు, చిన్నమ్మ (అన్నయ్యగారి అందాలరాణి), పెద్దమ్మ, విశ్వంభర శంభు దేశికులు, సారిపుత్రుడు, పాలమూరు, నాయనగారు, దేవగిరి మహాదేవుడు - ఇవన్నీ నిజమా? కల్పిత పదాలా? అని గమనించారు.

కల్పిత పదాలు కావు.

అవన్నీ పన్నెండో శతాబ్దపు చరిత్రకు సంబంధించినవే!

కామసాని, భళ్ళాల సోమేశ్వరుడు అన్నపేర్లు దొరకలేదు చరిత్రలో.

మిగిలిన పేర్లు దొరికాయి.

రుయ్యమ్మ రుద్రమదేవి కూతురు.

ఇందులూరి అన్నయ్యగారి భార్య.

అన్నయ్యగారి అందాలరాణి 'చిన్నమ్మ'. అంటే రుయ్యమ్మే కావచ్చు.

పెద్దమ్మగారి దర్బారు అంటే, రుద్రమదేవి దర్బారా? మరి నాయనగారంటే ఎవరు?

గణపతి దేవుడు కావచ్చు.

విశ్వంభర శంభుదేవుడు గణపతి దేవునికి వీరశైవదీక్షనిచ్చిన ఆరాధ్య గురువు.

ఆ పేర్లూ చరిత్రలో దొరికింది.

సారిపుత్రుడూ, శివాచార్యుడూ ఈ రెండుపేర్లూ దొరకలేదు.

పాలమూరు అంటే మహబూబ్ నగర్ జిల్లా.

"రుద్రమదేవి మీదికి దేవగిరి యాదవరాజైన మహాదేవరాజు మూడు లక్షల సైన్యంతో క్రీ.శ.1260 - 70 మధ్య ప్రాంతంలో దండయాత్రకు వచ్చాడు. రుద్రమదేవి అతడితో పదిహేను రోజులు యుద్ధంచేసి ఓడించి తరిమివేసింది" అన్నాడు రాం, ఆనందరావుతో.

"రామచంద్రరావుగారూ! మీరు చెప్పిన వివరాలను బట్టి, ఈ భళ్ళాళ సోమేశ్వరుడనే వ్యక్తి కాకతీయ గణపతిదేవుని కాలంలో ఉండే ఒక శిల్పి అని అర్థమవుతున్నది. కామసాని అనే వ్యక్తికూడా ఆ కాలపు స్త్రీయే. వీరిరువురూ ప్రేమించుకున్నారు. సోమేశ్వరుణ్ణి గణపతి దేవుడు శివాలయాలు నిర్మించేందుకు ఉపయోగించుకున్నాడు. అలాగే జైన మందిరాలను కూడా రాజాజ్ఞతో ఈ సోమేశ్వరుడు శివాలయాలుగా మార్చినట్లు తెలుస్తున్నది. ఇతడెందుకో గోళకీ మఠానికి పోయాడు. బహుశా దాని నిర్మాణానికి కావచ్చు. ఆ తర్వాత ఏమయిందో మనకు తెలియదు" అన్నాడు ఆనందరావు.

"సోమూ! నీకు ప్రయోగం చేసిన వాడిని పదాక్షిగుడిముందు ఎనుమును నరికినట్లు నరుకుతానన్నది కామసాని - మన మాధవ్‌తో" అన్నాడు రాం.

"రామచంద్రరావుగారూ! ఇలా ఎనుబోతులను అమ్మవారి గుడిముందు నరకడం పన్నెండో శతాబ్దపు సాంఘికాచారమే. శ్రీ కృష్ణదేవరాయలు కూడా ఒక ఎనుబోతును అడవినుండి తెస్తే, విశ్వనాథ నాయకుడనేవాడు ఒకే వ్రేటుతో ఏనుగంతటి దున్నను నరికినట్లు వుందికదా!" అన్నాడు ఆనందరావు.

"ఈ వివరాలను బట్టి యీ కామసాని - సోమేశ్వరుల ప్రణయం పన్నెండో శతాబ్దపు కథ అని తెలుస్తున్నది" అన్నాడు రాం.

"అయితే మాధవ్‌ను ఆమె సోమేశ్వరుడని ఎందుకు పిలుస్తున్నది? ఇంతకూ ఆమె ఎవరు? మనిషా - దయ్యమా? ఎక్కడి నుంచి వచ్చి ఎక్కడికి పోతున్నది?"

"ఆనందరావుగారూ! ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలంటే ఇంకా కొంతకాలం ఎదురుచూడాలి. కనీసం వచ్చే పూర్ణిమ దాకానన్నా".

"ఆమె పూర్ణిమనాడే ఎందుకు కన్పడుతున్నది, మాధవరావుగారికి?" ఆనందరావు అడిగాడు.

"అదీ ఇంకా ప్రశ్నార్థకంలోనే వుంది. దీని జవాబుకోసం కూడా ఎదురు చూడవలసిందే మనం". (...ఇంకావుంది)

న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతినందినది




## దేశభక్తిగీతం (బృందగీతం)

ధరణీ మా ప్రాణం ఈ ధరణీ మా ధ్యానం
మాతృభూమి పై తరగని విశ్వాసం
మనుష్యులే మహా మహా యోధులూ-హోయ్-
మనుష్యులే మహా మహా యోధులూ //ధరణీ//

ఎంత పూజించినా ఈ భరతభూమినే
ఎంత అర్చించినా ఈ భరతమాతనే
ఎంత మంచిసల్పినా ధరణి గౌరవానికే
ఎంత సిరి లభించినా ఈ ధరిత్రీప్రజలకే
మా జీవితం.......
మా జీవితం మహా ధరణికంకితం
ఈ అఖండ భారతం మాకువరం //ధరణీ//

మొదటి కవితలల్లిన వాల్మీకి మాదైవం
రాగాలు నేర్పిన త్యాగరాజు మాధనం
తెలుగుభాష తెల్పిన నన్నయ్య మాగురువు
తెలుగు తీపి పంచిన పోతన్న మా నెలవు
మా వేదమూ........
మా వేదమూ సర్వ సమ్మేళనం
భారతికీ హృదయ సహిత స్వాగతం //ధరణీ//

న్యాయం మా జ్ఞానం-అన్యాయం అజ్ఞానం
మంచివారి మనసులే పావనం
పాపాలే ప్రళయమై-శాపాలే గరళమై
మంచిచెడుల భేదాలూ తెలుపులే
మా దేశమూ.......
మా దేశమూ మహా సందేశమూ
సకలకళల నిలయమూ భారతం //ధరణీ//

– శేషం సుప్రసన్నాచార్యులు

**Husnabad, AP**

*ప్రముఖ తత్త్వవేత్త ఎంపిడో క్లెస్‌ను ఓ యువకుడు కలుసుకుని

"నేను అనేకమంది తెలివైనవారినీ, ప్రతిభావంతుల్నీ కలుసుకుని మాట్లాడాను. అందువలన నేను చాలా తెలివైనవాణ్ణి అయ్యాను" అంటూ గొప్పలు చెప్పుకున్నాడు.

అందుకు ఎంపిడోక్లెస్ చిరునవ్వుతో "నేను అనేకమంది శ్రీమంతులతో మాట్లాడాను. ఐనప్పటికీని ధనవంతుణ్ణి కాలేకపోయాను" అని చెప్పాడు. – పట్నం శేషశెట్టి

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

__________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH __________

__________

ADDRESS: __________ No. __________ Street

__________ City __________ State/Zip Code

PHONE: __________ Home __________ Office

OCCUPATION: __________ Member's __________ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:__________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

**F95107206:** Brother and sister invite alliance form non-smoking, non-Bhardwaja Telugu Brahmin professionals for their fair, beautiful sister, 25, 5'4", brought up in Delhi (BS, Home Science, M.S.W)and currently working in Hyderabad. Please call (603) 888-9305.

**F95107306** Uncle seeks alliance from professional brahmin boys for his niece, 22 yrs, 5'3", working in Hyderabad as a computer programmer/operator. Good looking, well versed in house hold chores. Please w.r.to the following address.

**F96017403:**Telugu Brahmin parents invite alliance for their daughter, Ph.D.,(USA), 29 yrs, 5'4" working in NYC from same caste, well qualified non-Harithasa professionals with good family background and values, prefarably from East Coast. Pl. Contact: Mrs. K. Malathy, (718) 855-4401.

**F96017503:** Telugu niyogi brahmin parents invite correspondence fromparents of telugu brahmin boys (subsect no bar) 24-26 yrs age, U.S Citizen, Green card or H1 Visa holders for their daughter 21 years. Final Pre Med. Pl.w.r.to "Athreya" 2240 Foot Hill Drive, #E112, Salt Lake City, UT 84109, Ph: (801) 466-2975.

**F96017603:** Parents looking for alliance from Telugu Brahmin professionals for their daughter, 23 yrs. 5'3",fair, pretty, currently pursuing Masters degree. Born and raised in US with strong traditional indian values. Seek a non-smoker, teetotaller, vegetarian US Citizen or PR, Please respond with biodata and photo to the following address.

**F96027702:** Alliance invited from Telugu Brahmin professionals, 25-29 yrs. for a very fair, pretty sister, 23 yrs. Final year law student. Pl.cl.(201) 945-5463 for further details

**F96027802:** Alliance invited from Telugu Brahmin boy for a Telugu Brahmin girl, 28 yrs, very fair and beautiful, Engineer and MBA, well employed in east coast. Vegetarian, Very short marriage annulled. Pl. reply to the following address.

**M95095506:** Brother invites matrimonial correspondence from Telugu Brahmin Girls for groom, 29 yrs, 5'6", news paper reporter for a Fortune 200 group. Call (609) 275-5191 for more details.

**M95105606:** Mother, seeking alliance for her Ph.D. Engr. son (32) well settled from highly qualified, professional, good looking South Indian Vegetarian Female. Please reply with the photo for the following address.

**M95125704:** Sister invites correspondence for 26yrs. 6' tall and handsome, MS Comp. Sc. Engr brother working in Texas from professional Telugu, Brahmin, Non-Bharadwajasa gotra, tall and good looking girls. Pl. Cl. (516) 689-8927 or send biodata to 22 Hillside Rd. Stonybrook, NY 11790.

**M96015803:** Alliance invited for handsome, Telugu Brahmin male, 26 yrs. 5'3½", pharmacist, raised in Canada. Seeking a university degree holder/professional, intelligent, charismatic Hindu Brahmin Telugu woman with indian values. Please call (519) 641-6825.

**M96015903:** Alliance invited from attractive, educated, vegetarian with a fine blend of Indian and Western culture Telugu Brahmin girls for a 34 yr. old, Ph.D., handsome Telugu Brahmin Professional. Pl. w.r.to following address.

**M96016003:** Brother invites correspondence fromeducated women (USA/India) for 44 yrs. US Citizen, Ph.D. Engr in a leading corporation. Widower with two children. No bars. Please call (908) 369-4790.

**M96026102:** Telugu Brahmin (Bharadwaja) parents invite alliance fo son 28 yrs, 5'6" tall, US citizen, computer science professional, well settled with six figure income. Modern and broad-minded family. Caste no bar. Pl. Cl. (609) 716-1767.

**M96026202:** Telugu Brahmin parents invite correspondence from Telugu Brahmin girls with professional background, 21-24 yrs, US. Cit. or PR for their US born son, raised with traditional values, 26 yrs, 5'6", non-smoker, resident physician. Biodata & recent photograph requested to following address.

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears **SIX (New Policy for 1996 as per the request of the membership.)** consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**



YOUTH FORUM

Bharati Kalasapudi, New Hyde Park

## ANSWERS TO THIS MONTH 20 QUESTIONS

1. God Poseidon, king of the sea whose anger stirred up the water and caused earthquakes.
2. The Richter scale.
3. Charles F. Richter
4. The theory says that the earth's crust is made up of many huge plates that are always moving?
5. This theory explains how earthquakes occur. When all the plates are moving the rock is bending slowly. When the rock can bend no further, it breaks and snaps into it's original shape. This is an earthquake.
6. The point on the ground directly above the focus.
7. Primary(P) waves; Secondary(S) waves and Long(L) waves.
8. It is a place where four out of five earthquakes occur.
9. A place where two plates meet.
10. The San Andreas fault in California. It's 700 miles long.
11. It happened on July 28,1976 and it measured 8.2 on the Richter scale.
12. Six and above
13. A Mercalli scale.
14. Italian seismologist Giuseppe Mercalli.
15. When an earthquake originates deep inside the earth, the waves go through water as well land. This is called a tsunami.
16. Tsunami word that means harbor wave.
17. In the Mediterranean on the island of Cyprus, the city of Kourion was wiped in A.D. 365,
18. A tsunami.
19. The Transasmerica Building.
20. A few minutes.


# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

***AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS***
***TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS***
**CORAL ROSES,JADE LEAVES**
**GRADUATED CULTURED PEARL NECKLACES**
***OTHER COSTUME JEWELRY***

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
**BY APPOINTMENT ONLY**
**MAIL ORDERS ACCEPTED**
**(718) 523-4022**


# ఉత్తమ రచనల పోటీ

ఉత్తమ అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయితలను ఉత్తేజ పరచే ఉద్దేశ్యంతోనూ, ఔత్సాహిక రచయితలని ప్రోత్సాహిద్దామనే అభిలాషతోనూ, రెండు ఉత్తమ రచనల పోటీలు నిర్వహిస్తున్నాం.

| | | |
|---|---|---|
| ఉతమ కథానిక : | మొదటి బహుమతి | $ 116 |
| | రెండవ బహుమతి | $ 58 |
| ఉత్తమ గేయం: | మొదటి బహుమతి | $ 116 |
| | రెండవ బహుమతి | $ 58 |

ముఖ్య అంశాలు:

1. కథానికలు తెలుగులో పది పేజీలు (8 1/2 - 11సైజు వ్రాతలిపిలో మించకూడదు. గేయాలు తెలుగులో రెండు పేజీలకు మించకూడదు.

2. ఉత్తర అమెరికా నివాసులైన రచయితల అముద్రిత, స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగీకరింపబడతాయి. కలం పేరుతో వ్రాసినా అసలు పేరు, చిరునామా, ఫోను నంబరు మాకు తెలియాలి.

3. ఉత్తమ రచనల నిర్ణయం డాక్టరు పెమ్మరాజు వేణుగోపాలరావు (అట్లాంటా, జార్జియా) గారి ఆధ్వర్యంలో అజ్ఞాత న్యాయ నిర్ణేతలు విడివిడిగానూ, కలిసి, నిర్ణయిస్తారు.

4. బహుమతి పొందిన కథానికలు, ఇతర సృజనాత్మక కథలూ మా రాబోయే '' అమెరికా తెలుగు కథానిక'' - మూడవ సంకలనంలో ప్రచురింపబడుతాయి. బహుమతి పొందిన గేయాలూ ఇతర సృజనాత్మక గేయాలూ '' అమెరికా తెలుగు గేయం'' - మొదటి సంకలనంలో ప్రచురించబడతాయి.

5. అమెరికాలో నివసిస్తున్న రచయిత లందరినీ ఈ పోటీలో పాల్గొనమని కోరుతున్నాం. మీకు తెలిసిన ఔత్సాహిక రచయితలకి ఈ విషయం తెలియపరచి పోటీలో పాల్గొనమని ప్రోత్సాహించ గలరని మా అభిలాష.

6. రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ:

ధాత నామ సంవత్సర ఉగాది మార్చి 20, 1996

7. రచనలు పంపవలసిన చిరునామా:

Vanguri Foundation of America, Inc.,
Attention: Vanguri Chitten Raju
P.O.Box 1948
Stafford, TX 77497

ఇతర వివరాలకు

రాజు వంగూరి 713 493 9054 (ఇల్లు), 713 499 4444 (ఆఫీసు)

పి. వేణుగోపాల రావు 404 634 4982 (ఇల్లు), 404 727 4297(ఆఫీసు)



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- **Education**
- **Business Issues**
- **Retirement Planning**
- **Tax Management**
- **Estate Planning Design**
- **Investments**

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents